


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 23, అక్టోబర్ 2024 8 పేజీలు




## నెల్లిపాక పోస్టాఫీసులో.. భారీ అవినీతి కుంభకోణం

- ఒకే కుటుంబంలో ఫిక్స్ డిపాజిట్ రూ 5.90లక్షల కుచ్చుటోపీ
- బ్రాంచ్ పోస్టల్ అధికారి ఘరానా మోసం
- విత్ డ్రా వోచర్లతో సొమ్ము స్వాహా
- అది మంటోన్న 2వేల మంది ఖాతాదారులు
- పాస్ బుక్ ల తనిఖీల అనంతరం వాస్తవాలు వెలుగులోకి ..
- పోస్టుమాస్టర్ ని సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు.
- విచారణ చేపట్టిన తపాలా శాఖ అధికారులు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - అభం శుభం తెలియని అమాయకుల్ని నమ్మించి వారిని తమ బ్రాంచీ పోస్టాఫీసులో ఖాతాదారులుగా తయారుచేసి వారి ద్వారా లక్షల్లో, వేలల్లో సొమ్ములను కట్టించుకున్నాడు. ఏదో ఒక రోజు దొంగతనం బయట పడుతుందని మన పెద్దలు ఊరికే చెప్పలేదు కదా.. అలానే ఇక్కడ పోస్టుమాస్టర్ బాగోతం సోమవారం బట్టబయలైంది. ఆయన అవినీతి లక్షలు వరకు డబ్బులు కాజేసుకున్నట్లు ప్రాథమిక అన్వేషణలో తేలిందని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక పోస్టాఫీస్ బ్రాంచీని పోస్టాఫీస్ రూపాంతరం చెందిన తర్వాత చుట్టూ పక్కల వారంతా ఇక్కడికే రావాల్సి వస్తోంది.

2లో



## కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- పాఠశాల హెడ్ మాస్టర్ పై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలి
- ఆసుపత్రి నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్ల పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలి
- ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ

ఖమ్మం, సూర్య బ్యూరో : జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల లబ్ది పొందేలా అధికారులు పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి నిర్వహించారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు, రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర అంశాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఈఈ హౌసింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జాతీయ రహదారులు, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు.

2వ పేజీలో...

## పిడుగు పాటుకు ఇద్దరు మృతి

తండ్రి కూతురు మృతి

కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు



7లో

### ఎస్ ఎ ఆర్ రైస్ మిల్లును
## సీజ్ చేయాలి..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్). . ప్రభుత్వాన్ని మోసం చేసి 81 కోట్ల రూపాయల ధాన్యం కుంభకోణం చేసిన ఎస్ ఎ ఆర్ రైస్ మిల్లును సీజ్ చేసేవరకు ఒప్పుకునేది లేదని రైతు రైతు సంఘం మండల బాధ్యులు దొడ్డపునేని. కృష్ణార్జుంటావు ఒకప్రకటనలో ప్రభుత్వాన్ని ఏచ్చరించారు. కుంభకోణం చేసిన ధాన్యాన్ని తిరిగి రికవరి చేయాల్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు.రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొంటున్నారని వైరా,కొణిజర్ల, ఎన్కూర్ మండల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### కూనంనేని కృషితో..
## రూ.16.70కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు



- పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరు
- సోములగూడెం బూడిదవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరు
- బేతంపూడి-నాణ్యతన్డ రోడ్డు, బ్రిడ్జికి రూ.2.50కోట్లు మంజూరు
- బ్రిడ్జీలు, రోడ్ల నిర్మాణానికి మరో రూ.6.70కోట్లు మంజూరు
- ప్రజాసమస్యల శాశ్వత పరిస్కారదిశగా అడుగులు
- మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

4లో



## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఖమ్మం ప్రధాన ఆస్పత్రికి అధిక నిధులు తీసుకొస్తా

ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

హాస్పిటల్ పరిశీలన, మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులతో భేటీ

7లో

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలి

8లో

# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, బ్యాటరీ ఆధారిత వాహనాలను అవసరం, అర్హత ఉన్న దివ్యాంగులకు అందించేందుకు కేంద్ర అధికారులను ఫాలో అప్ చేస్తూ క్యాంపు నిర్వహణ కోసం కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ట్రై సైకిళ్లు నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పత్తి పంట అధికంగా పండుతూ జిన్నింగ్ మిల్లులు లేని క్లస్టర్లను గుర్తించాలని, అక్కడ సిసిఐ ద్వారా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచారణ నిర్వహించి ఆ నివేదికను నేరుగా జిల్లా కలెక్టర్, ఎంపీకి అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే సిబ్బంది, అధికారులను ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు. సత్తుపల్లిలో మంజూరైన ఆసుపత్రులలో సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు కలెక్టర్ ద్వారా నివేదిక సమర్పించాలని ఎంపీ సూచించారు. జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు. అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఇసుకను సొంత అవసరాలకు ప్రజలు వాడుకునేందుకు గల అవకాశాలను పరిశీలించి అనుమతించాలని ఎంపీ అధికారులను కోరారు. యాసంగి నుంచి పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతుల తరపున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ జిల్లా కలెక్టర్ కు సూచించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలో 5 మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చిన్నారి కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో పిల్లల హెల్ప్ లైన్, డ్రగ్స్ వినియోగం, బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు. జిల్లాలో పండే పంటల ఆధారంగా ఏర్పాటు చేయడానికి అవకాశం గల పరిశ్రమల స్టడీ నిర్వహించామని అన్నారు.



ఎథనాల్ ఫ్యాక్టరీ, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, రైస్ మిల్లర్ల క్లస్టర్లు, పౌల్ట్రీ, కారం తయారీ కేంద్రం, మొదలగు పరిశ్రమల ఏర్పాటుకు మన జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా రుణాలు, పిఎంఎఫ్ఎంఈ, ముద్రా రుణాలు మొదలగు అంశాలపై ప్రచారం కల్పిస్తూ, అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని, రుణాలు పొందేందుకు ఏ దరఖాస్తులు సమర్పించాలి, మొదలగు వివరాలను ఆసక్తి గల వారికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అక్రమ బియ్యం తరలింపు నివారణకు తీసుకుంటున్న చర్యలు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం బోనస్ లో అవకతవకలను అరికట్టేందుకు ధాన్యం నాణ్యతతో పాటు సన్న రకం ధాన్యం రైతు ఆ గ్రామంలో పండించారని, ఇంత దిగుమతి వచ్చిందని వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా సదరం క్యాంప్ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం లక్షా 50 వేల పైగా వివిధ రకాల పెన్షన్లు అందుతున్నాయని, మరో 15 వేల వరకు పెన్షన్లు జారీ చేయాల్సి ఉంటుందని, ఇందులో డయాలసిస్ పేషెంట్లు కూడా ఉన్నారని, ప్రభుత్వం నుంచి నూతన పెన్షన్ మంజూరు కొరకు ఆదేశాలు వచ్చిన వెంటనే నూతన పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో కనీస మౌళిక వస్తువులు కల్పించామని అన్నారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి పాలు, ఆయిల్ దుర్వినియోగం అవుతున్నాయని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందేంచే సబ్సిడీలు, రుణాలు మొదలగు అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. పిఎంఎఫ్ఎంఈ ద్వారా గిరిజనులను పారిశ్రామికవేత్త తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశం గురించి తెలియజేస్తూ ఆసక్తి గలవారు అంది పుచ్చుకునేలా చూడాలని అన్నారు. మిల్లుల దగ్గర ధాన్యం నాణ్యతపై ఎటువంటి కొర్రిలు జరగకుండా చూడాలని, రైతులకు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఖమ్మం జిల్లా కేంద్రానికి రావాల్సి ఉందని, ఇది దివ్యాంగులకు చాలా ఇబ్బందిగా ఉందని, నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో కూడా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌళిక వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ కు అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసి, సస్పెన్షన్ కు గురైన హెడ్మాస్టర్ ను అదే పాఠశాలలో ఎలా పోస్టింగ్ ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తన అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని అన్నారు. అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు అన్నారు. సత్తుపల్లిలో మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయి మొదలగు వివరాలను ఆరా తీశారు. పనులు పూర్తి చేయడంలో ఆలస్యంచేస్తున్న కాంట్రాక్టర్ కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎలా అప్పగించారని, సింగల్ టెండర్ ఎలా అనుమతి ఇస్తున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు దారి మధ్యలో రైల్వే లైన్ దగ్గర ఆర్.ఓ.బి లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా బ్రిడ్జి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రాధాన్యతగా భావించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. గత 10 సంవత్సరాల కాలంలో పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇసుక తరలింపు అవకాశం కల్పించాలని అన్నారు. స్టీల్ ప్లాంట్ రైల్వే లైన్, ఖమ్మం ఇల్లందు దారిలో రైల్వే లైన్ ఉందని, ఇక్కడ ఆర్.ఓ.బి. లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యుత్ స్తంభాలు అవసరమున్న చోట వేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాక పోస్టాఫీసులో భారీ అవినీతి కుంభకోణం





మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో నెల్లిపాక బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో 2వేల మంది పైచిలుకు ఖాతాదారులు గత కొన్నేళ్లుగా ఈ పోస్టాఫీసులో తమ ఖాతాల ద్వారా సేవలను వినియోగించుకుంటూ టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, పోస్టల్ సేవింగ్ ఖాతా ద్వారా ఈ బ్రాంచి పరిధిలో నెల్లిపాక, టేకులగుట్ట, మోతే, గరిగొడ్డు, రామచంద్రపురం, మల్లెలమడుగు, మొండికుంట, బిజీ కొత్తూరు, కురవపల్లి కొత్తూరు, తుమ్మల చెరువు, వెంకటాపురం, మామిళ్లవాయి తదితర గ్రామాల్లో ఎక్కువ శాతం ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఈ పోస్టాఫీసులో తమ సొమ్ములను దాచుకుంటున్నారు. వారికి ఏమీ తెలుసు ఇక్కడ ఒక (కాట్రాజు) పోస్టుమాస్టర్ వెంకటేశ్వర్లు తమ సొమ్ములపై నిఘా వేసి ఉన్నాడని... వారికి ఏ మాత్రం సందేహం కలగకుండా వారికి నెలనెలా కడుతున్న డబ్బులకు బదులు పాస్ పుస్తకంలో ఎంట్రీ చేస్తున్నాడు. కానీ ఆఫీసుకు వెళ్లాక దానిని ఆన్లైన్లో ఎంటర్ చేయకపోవడం గమనార్హం. నెల్లిపాక పోస్టాఫీస్ విడిపోయి సబ్ పోస్టాఫీసులో ఏర్పడిన తర్వాత కూడా గత కొన్నేళ్లుగా కొనసాగుతోన్న డిపాజిట్లు, వివిధ రకాల ఖాతాల్లో తమ సొమ్మును తిరిగి తీసుకోవాలంటే నెల్లిపాక తిరిగి రావాల్సిందే. ఖాతాదారుల్లో కొంతమందికి వచ్చిన అనుమానం వల్ల విచారణ చేపట్టాలని వేడుకున్నారు. ఏజెన్సీలో నిరుపేద కుటుంబీకులు కావడం నిరక్షరాస్యులుగా ఉన్న గిరిజన, అమాయక ప్రజలు లక్షల్లో ఫిక్స్ డిపాజిట్, సేవింగ్ ఖాతాల్లో ఉన్న సొమ్మును బ్రాంచ్ లో పనిచేస్తోన్న పోస్టుమాస్టర్ వెంకటేశ్వర్లు వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి ఆశలపై నీళ్లు చల్లాడు. వారిని మనో వేదనలో నెట్టేయడం జరిగింది. ఏది ఏమైనా ఇలాంటి డబ్బుల కోసం ఎంత వరకైనా దిగజారే వారి నుంచి ఈ అమాయక ప్రజలు ఎప్పుడు బయట పడతారో%% అందుకే నిరక్షరాస్యత కంటే అక్షరాస్యత మిన్న అని ఊరికీ చెప్పలేదు పెద్దలు.. మరి దీనిపై ఎందుకు ప్రభుత్వ అధికారులు ఫోకస్ చేయడంలేదో వారి విజ్ఞతకే వదిలేద్దాం.

**ఒకే కుటుంబం నుంచి రూ.5.90 లక్షల కుచ్చుటోపీ :** కాగా, నెల్లిపాకలో ఒకే కుటుంబంలో ముంద్రు నారాయణరావు నుంచి రూ.1.90 లక్షలు, వాగ్దేవి నుంచి రూ.4లక్షలు గౌర్రుముచ్చు వెంకటరమణ నుంచి రూ.50వేలు, గౌర్రుముచ్చు మోహన్ రావునుంచి రూ.1.50లక్షలు, కర్రీ విజయలక్ష్మి నుంచి రూ.1.50లక్షలు, కనితి ఈశ్వరమ నుంచి రూ.1 లక్షలు వసూలు చేసి దానికి సంబంధించిన పాస్ బుక్ లో ఎంట్రీ చేసి ఆన్ లైన్ లోఎంట్రీ చేయకుండా భలే చాకచక్యంగా తప్పించుకోవడానికి ప్రయత్నం చేశారని తెలుస్తోంది. ఖాతాదారుల్లో కొంతమంది విజ్ఞాపన మేరకు తనిఖీ చేయాలని కోరగా, సోమవారం తనిఖీ చేపట్టారు. ఇందులో ప్రాథమిక అన్వేషణ ప్రకారం తేలిందేంటంటే సుమారు రూ.10లక్షల నుంచి రూ.15 లక్షల వరకు మాయమైనట్లు విశ్వసనీయమైన సమాచారం. ఈ విచారణ సుమారు 15 రోజులు కొనసాగుతుందని, 2వేల మంది ఖాతాదారుల పాసు బుక్కులను పరిశీలిస్తే సుమారు రూ.50లక్షల నుంచి రూ.60 లక్షల వరకు సొమ్ములు గోల్ మాల్ అయి ఉండొచ్చని స్థానికులు అంచనాలు వేస్తున్నారు.

**విత్ డ్రా వోచర్లతో సొమ్ము హాంఫట్ :** వడ్డించే వాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చున్న అందాల్సినవన్ని అందుతాయని ఊరికే చెప్పలేదు పెద్దలు మరీ ఇక్కడ డబ్బులు ఎలా విత్ డ్రా చేసుకున్నాడో చూస్తే సంభ్రమాశ్చర్యంలో పడిపోక తప్పదు సుమా. ఏజెన్సీ ప్రాంత వాసులే కదా వారికి ఏమీ చదవడం కానీ రాయడం కానీ రాదు కదా అని వారి పేర్లతో విత్ డ్రా ఫామ్లు నింపి చాక్లెట్లు, బటానీల్లా ఇష్టమొచ్చినప్పుడల్లా వారి నుంచి వేలి ముద్రలను సేకరించి వారికే తెలియకుండా డబ్బులు విత్ డ్రా చేసి తన టాలెంట్ నిరూపించుకున్నాడు ఘరానా మోసగాడు పోస్టుమాస్టర్ వెంకటేశ్వర్లు. ఈయన బాగోతం గురించి ఎంత చెప్పిన తక్కువే... ఎందుకంటే అవినీతి లీలలు అలా ఉన్నాయని పలువురి అభిప్రాయం. ఏది ఏమైనా ఎంత కష్టపడితే వస్తుందో ఆ కష్టం పడ్డ వ్యక్తిని అడిగితే తెలుస్తోంది బాధేంటో... ఇలా ఈజీ మనీ సంపాదించడం కోసం కొందరు అనుసరిస్తోన్న వ్యవహారాలు చూస్తుంటే మనిషి తన నీడను కూడా నమ్మలేని పరిస్థితుల్లో నెట్టివేయబడుతున్నాడని చెప్పవచ్చు.

**బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభం :** పోస్టల్ ఇన్ స్పెక్టర్ రామ్మూర్తి నెల్లిపాక బంజర బ్రాంచ్ పోస్టాఫీన్ కార్యాలయంలో అవినీతి జరిగినట్లు సమాచారం అందిన మేరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని మణుగూరు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్ స్పెక్టర్ రామ్మూర్తిని విచారణ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. సోమవారం ఆయన సంబంధిత బాధితుల పాస్ బుక్కులను స్వాధీనం చేసుకొని విచారణ మొదలు పెట్టానని చెప్పారు. పాసు బుక్కుల్లో ఎంట్రీ అయిన ప్రతి రూపాయి విచారణ అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తర్వాత ఖాతాదారులకు వారి డబ్బులు తిరిగి తపాల శాఖ తెలుస్తుందని వారు వివరించారు. వీలైనంత త్వరలో ఈ ఖాతాదారుల డబ్బులు ఏమయ్యాయో వివరంగా తెలియజేస్తామని, అప్పటి వరకు ఖాతాదారులు కాస్త సంయమనం పాటించాలని, తమకు సహకరించాలని ఆయన ఖాతాదారులను ఉద్దేశించి పేర్కొన్నారు.

## కొమరం భీమ్ గొప్ప పోరాటయోధుడు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-** కొమరం భీమ్ నిజం ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా తమ ఆదివాసుల అస్తిత్వాన్ని, అటవీ సంపద, నమ్ముకున్న భూమి, నీటిని తమదే అని జల్, జంగిల్, జమీన్ నినాదంతో పోరాటం చేసి నిజాం నవాబుకు ఎదురెల్లిన గొప్ప పోరాట యోధుడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంగోతు వెంకటేశ్వరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో కొమరం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన ఉపాధ్యాయులతో కలిసి కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు కొమరం భీమ్ పోరాట యోధుడని, ఆదివాసీల కోసం చేసిన కృషి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రవీణ్ కుమార్

### మృతదేహానికి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బోయిల్లా ప్రవీణ్ కుమార్ మృతి చెందాడు. మంగళవారం మణుగూరు ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రవీణ్ మృతదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. అనంతరం ఆయన మృతదేహాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం చేసి పంపించాలని మణుగూరు ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌సూపరిడెంట్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని పార్థివ దేహం పైనే తుది శ్వాస విడిచిన తల్లి

### హృదయ విధారక ఘటన చూసి బోరున విలపించిన బంధువులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** గుండెపోటుతో సోమవారం ఉదయం మృతి చెందిన కుమారుని పార్థివ దేహాన్ని చూసిన తల్లి గుండె ఒక్కసారిగా ఆగిపోయింది. కొడుకు అంత్యక్రియలకు ముందే తల్లి అనంత లోకాలకు పయనించడంతో బస్తీ వాసుల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మంగళవారం ఉదయం కొడుకు అంత్యక్రియలు జరుగుతుండగా కడసారిగా చూసుకుందామని దగ్గరకు వెళ్లి చేతితో తల మర్దన చేస్తుండగానే ఆ గుండె ఆగిపోవడంతో అక్కడ ఉన్న బంధు,మిత్రులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. కళ్ళ ముందే ఈ హృదయ విదారక ఘటనను చూస్తున్న వారందరూ కంటతడి పెట్టకుండ ఉండలేకపోయారు. మూడవ కుమారుడైన కృష్ణ కు వైద్యం పట్ల కొంత అవగాహన ఉండటంతో సి పి ఆర్ చేసి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి డాక్టర్లు కూడా సిపిఆర్ ద్వారా ఆ తల్లి ప్రాణాలను బ్రతికించాలని చూసిన ఫలితం దక్కలేదు. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణం జగదాంబ సెంటర్ లోని పీర్ల ఆసర్ ఖానా మాలిక్ అయిన పసుపులేటి నరేందర్ సోమవారం ఉదయం గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందారు. ఆ సమయంలో నరేందర్ తల్లి సులోచన వైజాగ్ లో ఉన్న మూడవ కుమారుడు పసుపులేటి కృష్ణ వద్ద ఉన్నది. అన్నయ్య మృతి వార్తను కృష్ణ తల్లితో చెప్పకుండా ఇల్లందు కు వెళ్దామని కారులో తీసుకొచ్చారు. సోమవారం రాత్రి 8 గంటలకు ఇల్లందు చేరారు. ఒక్కసారి గా కుమారుని పార్థివ దేహన్ని చూడడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. రాత్రంతా ఏడ్చి ఏడ్చి గుండె నిబ్బరాన్ని కోల్పోయింది. మంగళవారం ఉదయం కుమారుని అంత్యక్రియలు జరుగుతుండగా కడసారి చూపు కోసం దగ్గరకు వెళ్లి తల నిమురుతూ కుప్పకూలిపోయింది. సులోచన మృతదేహాన్ని ఆసుపత్రిలోనే ఉంచి నరేందర్ అంత్యక్రియలను జరిపించారు. అనంతరం తల్లి సులోచన పార్థివ దేహాన్ని ఇంటికి తీసుకొచ్చి శీతలీకరణ వేటికలో ఉంచారు. బుధవారం అంత్యక్రియలు జరుపబోతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## సోలార్ పవర్ కార్మికులకు బోనస్ 5వేలు ఇవ్వాలని సీఐటీయూ ధర్నా




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన మాదిరిగానే లాభాల బోనస్ 5000 ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు సోలార్ పవర్ ప్లాంట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్నటువంటి అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించినటువంటి రూ 5000ల బోనస్‌ను అందరికీ ఇచ్చినట్టుగా సింగరేణి సంస్థ సంబంధించిన సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని సిఐటియు యూనియన్‌గా సింగరేణి జిఎం కు,ఎస్ఓటు జిఎంకు పర్సనల్ డిపార్ట్మెంట్ డీజీఎం కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి తాళ్లూరు కృష్ణ తెలిపారు. అయినప్పటికీ అట్టి బోనస్సు ఇంతవరకు కూడా ఇవ్వకపోవడంతో సోలార్ పవర్ ప్లాంట్ ముందు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులతో 39 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ మెయిన్ గేట్ ముందు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశామన్నారు. కాంట్రాక్టర్లుగా ఉన్న భెల్, సొలారీస్ యాజమాన్యానికి ఈ బోనస్ ల గురించి వివరించడం జరిగిందన్నారు. దానికి యాజమాన్యం స్పందిస్తూ కార్మికుల డిమాండ్ ను అధికారులకు తెలియజేసి వారికి బోనస్ వచ్చే విధంగా ప్రయత్నిస్తామని చెప్పారని తాళ్లూరు కృష్ణ పేర్కొన్నారు. కార్మికుల డిమాండ్ మేరకు బోనస్ ఇవ్వని పక్షంలో సోలార్ పవర్ ప్లాంట్కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు. తరువాత జరిగే పరిణామాలకు సింగరేణి సంస్థ బాధ్యత వహించాలని కార్మికులకు ఎలాంటి సంబంధం ఉండదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సోలార్ పవర్ ప్లాంట్ సిఐటియు అధ్యక్షులు జి ప్రేమ్ సింగ్, ఉపాధ్యక్షులు ఎం శంకర్, శ్యాం బాబు, చందర్, బాలు, హీరాలాల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగు రైతులకు ప్రభుత్వ రుణ ప్రోత్సాహకం

### ఎకరానికి రూ 1లక్ష 23వేలు ప్రోత్సాహం

### జాబ్ కార్డ్ కలిగి ఐదు ఎకరాలు ఉన్న రైతులందరికీ లబ్ధి

### వ్యవసాయ సహాయక సంచాలకులు పి రవికుమార్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మునగ సాగు చేసే రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రుణ ప్రోత్సాహం అందిస్తున్నాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక లాభాల వైపు రైతులు దృష్టి సారించాలని అశ్వరావుపేట వ్యవసాయ సహాయక సంచాలకులు పి రవికుమార్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో రైతులు పాల్గొని శాస్త్రవేత్తలు, చెప్పిన సాగు పద్ధతులు, సూచనలను, రైతులు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గుచూపి అధిక లాభాలు పొందాలన్నారు. ఇప్పటికే ఉద్యాన పంటల్లో భాగంగా పామాయిల్ సాగు భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా 80 వేల ఎకరాల్లో సాగవుతుందని, అశ్వరావుపేట నియోజకవర్గంలోనే 60 వేల ఎకరాల్లో పామాయిల్ సాగు అవుతుందన్నారు. దీంతో రైతులు కూడా పామాయిల్ సాగుతో అధిక లాభాలు పొందుతున్నారన్నారు. వ్యవసాయాన్ని అన్ని ప్రభుత్వ శాఖలకు విస్తరించి రైతు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని అందులో భాగంగానే మునగ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఎకరానికి రూ 1 లక్ష 23 వేలు ఖర్చు చేస్తుందన్నారు. రైతులకు పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు మునగసాగుపై దృష్టి సారించాలన్నారు. ఐదు ఎకరాలు ఉండి జాబ్ కార్డు లేని వారికి దరఖాస్తు చేసుకుంటే అట్టివారికి కూడా జాబ్ కార్డు మంజూరు చేసి ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్, ఏపీఓ శ్రీనివాసరావు, ఈసీ నరేష్, టెక్నికల్ అసిస్టెంట్ రాము, విస్తరణ శాఖ అధికారులు సాయిబాను, శ్రీనివాస్, అరుణ, రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్‌లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-:** పాల్వంచ మున్సిపాల్టీలో విధులు నిర్వర్తిస్తున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లుగా నాలుగున్నర ఏళ్ళుగా విధులు నిర్వర్తిస్తూ జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,ఏనాయకుడైనా ఎన్నికల ముందు గెలిపిస్తే జీతాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడం గెలిచాక ముఖం చాటేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనులు చేయడం మూలంగా మున్సిపాలిటీకి అవార్డులు వచ్చిన సంగతి మరువొద్దన్నారు. జిల్లా అధికారులు, స్థానిక ఎంఎల్ఏ వెంటనే స్పందించి స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెల్పర్ లకు జీతాలు ఇవ్వాలని లేనియెడం దశల వారీగా కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ దీక్షలకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు,న్యూడెమోక్రసీ నాయకులు నిమ్మల రాంబాబు,కాంగ్రెస్ నాయకులు గద్దెల రమేష్ ఎస్.కె.భాషా,కాపు సంఘం నాయకులు చిన్నంశెట్టి రంగారావులు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో కాకటీ హుస్సేన్, దద్దాల కార్తీక్, రాయల పార్వతి,వేముల రమణ,గూగులోత్ సరోజ,కాంపెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న మహా పాదయాత్రను జయప్రదం చేయండి

### మాలమహానాడు అధ్యక్ష కార్యదర్శులు కరకపల్లి సుధాకర్, వేమూరి సత్యం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 25 న జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో భద్రాచలంలో జరిగే మహాపాదయాత్రను జయప్రదం చెయాలని మాలమహానాడు మండలధ్యక్ష కార్యదర్శులు కరకపల్లి సుధాకర్, వేమూరి సత్యం పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల కులస్తులపై జరుగుతున్న వివక్షత అలాగే దాడులను ఖండిస్తూ ఈ ఇరవై ఐదొ తారీఖున జరిగే మహా పాదయాత్రలో పార్టీలకతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని మాలల ఐక్యతను చాటాలన్నారు. ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో మాలకులస్తులకు అన్యాయం చేయాలని చూస్తుందని, ఇప్పటికైనా మాలలం తా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.

# ఘనంగా ఎస్ ఆర్ శంకరన్ జయంతి





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టాన పరిధిలోని స్థానిక నటరాజ్ సెంటర్ లో గురుకుల వ్యవస్థాపకులు ఎస్ ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య స్వేరో హాజరై శంకరన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతు శంకరన్ జయంతిని స్వేరోస్ దేగా జరుపుకుంటున్నాం అన్నారు. అనంతరం స్వేరోస్ నెట్వర్క్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ,అధ్యక్షుడిగా జై భీమ్ రవీందర్ స్వేరో , ప్రధాన కార్యదర్శిగా సముద్రాల సత్యనారాయణ స్వేరోలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో నాయకులు శేషు స్వేరో , జిల్లా స్వేరో నాయకులు వానపాకుల నాగరాజు స్వేరో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఉండేటి జయరాజు, అవుల కృష్ణారెడ్డి, వెంపటి అనిల్, విష్ణు వర్ధన్ , మాదాసు వంశీ తదితరులు పాల్గొన్నారు .

## వైద్యాధికారి సంఘమిత్రను సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు పాష





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** ఇటీవల మండల వైద్యాదికారిగా నియమితులైన డాక్టర్ సంఘమిత్రను జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమూద్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ, విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ వివిధ గ్రామాలలో డాక్టర్ సంఘమిత్ర హెల్త్ క్యాంపులు, నిర్వహించే క్రమంలో వాగులు వంకలు సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ క్రమంలో జాకారం పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వైద్యాధికారిగా మా జాకారం పాఠశాలకు మొదటిసారి వచ్చిన సందర్భంగా సత్కరించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ పాయం సత్యవతి, పాయం రాంబాయి, బొమ్మల రమాదేవి, గోగ్గెల రాంబాయి, ఏఎన్ఎం పాయం సావిత్రి, హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్ బాబు, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకపురంలో ఏజెన్సీ చట్టాలకు తూట్లు

**ప్రధాన రహదారికి ఇరువైపులా అక్రమ భవనాలు నిర్మాణం**

**అనుమతులు లేని వాటిని కూల్చివేయాలి**

**టిడిపి మండల అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు**




**అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని వినాయకపురం గ్రామ ప్రధాన సెంటర్లో అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చివేయాలని టిడిపి మండల అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని వినాయకపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంబంధిత అంశంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వినాయకపురం ప్రధాన సెంటర్ అనగా అశ్వారావుపేట నుండి భద్రాచలం వెళ్ళు రహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా కట్టిన భవనాలు ఉన్నాయన్నారు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా కట్టిన కట్టడాలను కూల్చివేయాలని శ్రీనివాసరావు కోరారు.

# శ్రీ శ్రీ శ్రీ రాజాశ్యామలాంబ సహిత శత చండీ పూర్వక మహా సుదర్శన యాగము



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 20 తేదీ నుండి 30 వరకూ పాల్వంచ లోని సీతానగర్ కాలని పక్కన, భద్రాచలం రోడ్ లోని హెచ్ కన్వెన్షన్ హాల్ లో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమల్ హారిస్ విజయని ఆకాంక్షిస్తూ మహా సుదర్శన యాగము నిర్వహిస్తున్నారు. కందాళ సింహాద్రి ఆనందకుమార్, ఇంద్రగంటి చైతన్య బ్రహ్మత్వంలో,బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ కొడమంచిలి సత్యనారాయణ శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో అనేక మంది వేద పండితులచే అత్యంత వైభవోపేతముగా 11 రోజుల పాటు పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం 3వ రోజు ఉదయం 11 గంటలకు పాల్వంచ మహిళలు సౌందర్యలహరి సాహస్ర పారాయణం భక్తి శ్రద్ధలతో ఆలపించారు. అనంతరం అన్నా ప్రసాద స్వీకరించారు. 150 మంది మహిళలతో సామూహిక సౌందర్యలహరి పారాయణం చేసారు. ఈ పారాయణంలో కొణిజర్ల కవిత, బచ్చుహరీశ, కొప్పరపు నాగ, కోలాటం శ్రీలక్ష్మి, వారణాసి ధనలక్ష్మి,పసుమర్తి నిర్మల, అంగునూరి కల్పన,రంగా సుష్మా,కొప్పరపు శ్వేతా, గర్రె వీరమ్మ, సుమ, సుజాత,కృష్ణవేణి, కొప్పరపు సునీత, శ్రీదేవి, గర్రె కల్యాణి, గడ్డల కల్యాణి,స్రవంతి, తేజా, అశ్విని , తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేడు పెద్దమ్మగుడిలో బహిరంగవేలములు



**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో బుధవారం దేవాలయ ఆవరణలో సీల్డ్ టెండర్–కం–బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త కాంప్లెక్స్ని షాపు నెం–4 ను మూడు (3) సంవత్సరముల కాలపరిమితికి లీజు/ లైసెన్సు హక్కు పొందుటకు గారు రూ.50 వేలను దరవత్తుగా చెల్లించాలని పేర్కొన్నారు. అదేవిధంగా దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకం, పాత కాంప్లెక్స్ లోని షావు నెం–1 బొమ్మలు, బల్లలు, ఇతర వస్తువుల అమ్మకమునకు ఒక్కొక్కదానికి రూ.20వేల దరవత్తును, శివాలయం ముందుగల 3 షెట్టర్రీముల తొలగింపునకు రూ. 5 వేలను దరవత్తుగా చెల్లించాలని తెలిపారు. పూర్తి వివరాలకు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

**ఈ నెల 24 న అమ్మవారి హుండీ కానుకల లెక్కింపు**

దేవాలయంలో భక్తులు అమ్మవారికి మొక్కుబడిగా సమర్పించిన కానుకలు కలిగిన హుండీలను ఈ నెల 24 న ఉదయం 9 గంటలకు తెరిచి కానుకలను లెక్కించనున్నట్లు ఈఓ తన ప్రకటనలో తెలిపారు.

# కూనంనేని కృషితో రూ.16.70కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సుదీర్ఘకాలంగా గ్రామీణ, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గుర్తించి వాటి పరిస్కారంకోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిర్విరామంగా చేస్తున్న కృషికి అనతికాలంలోనే ఫలితాలు లభిస్తున్నాయి. పట్టణంలోని పాతకొత్తగూడెం నుంచి చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి రహదారిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించిన కూనంనేని ప్రతిపాదనలు అందించిన ఫలితంగా బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరయ్యాయి. నణ్యతండా మీదుగా బేతంపూడి నుంచి నల్లవాగు వరకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.1.80కోట్ల మంజూరి లభించింది, పాల్వంచ మండలంలోని సోములగూడెం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.4.00కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో గడ్డిగుట్ట తండా మీదుగా తెలగరామవరం నుంచి పులిగుండం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి, పాల్వంచ మండలంలో పుల్లాయిగూడెం నుంచి ప్రభాత్ నగర్ వరకు గతంలో రూ.కోటి మంజూరు కాగా మరో రూ.70లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామం నుంచి రూప్లా తండా రోడ్డులో రూ.1కోటితో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను వ ం ర ం గ ం వ శ్చ ం ద ం క ం కృషిచేస్తున్నామని, నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన రహదారులు, బ్రిడ్జిల పునర్నిర్మాణానికి సంబంధిత మంత్రులు, అధికారులకు ప్రతిపాదనలు అందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తాజాగా రూ.16.70కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మారుమూల పల్లెల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషిచేస్తున్నామని, ప్రతి గ్రామం మెరిసేలా..మురిసేలా అభివృద్ధి చేసి ప్రజలముందు ఉంచుతామని కూనంనేని స్పష్టం చేశారు.

# ఘనంగా కొమరం భీం జయంతి

**ఆదివాసీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి...**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్న్యూస్) –** ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందేబ్బ) ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొమరం భీం 124 వ జయతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత గొండ్ బెబ్బిలి కొమరం భీం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. భీం పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని పోరాటం కొనసాగించాలని ,ఆదివాసీలు అన్ని అన్ని విధాల నష్ట పోతున్నారని చట్టాలు హక్కులు విద్యకు దూరం అవుతున్నారన్నారు. పాలకులు ఆదివాసీల పై సవితి తల్లి ప్రేమ చూపిస్తూ ఏజెన్సీ ప్రాంత వరరులను నిలువు దోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు వీటి అన్నిటికీ ఉద్యమం తో నే హక్కులు సాదించుకోవాల్సుతం అని కావున ఆదివాసీలు ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధమంకావలని ఈ స ం ద ం ర ం భ ం ం గా పిలుపునిచ్చారు. హక్కులకొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలి అనే కుట్రతో కొత్తగూడెం పాల్వంచను కలిపి మరికొన్ని ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలని కుట్రలు చేస్తున్నారని ఈ ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని అందుకు ఆదివాసీలు ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మినర్సు ఉపాధ్యక్షులు బడిసా మోహన్, దారబోన రమేష్,చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరెం కృష్ణ , బంగారుచేలక మాజీ సర్పంచ్ బొర్రా శంకర్ , సీతారాం పురం మాజీ ఉపసర్పంచ్ తాటి పుల్లయ్య, వట్టం కార్తీక్, బండ రాజేష్, బడిశ మహేష్, కుర్సం లక్ష్మినర్సు , ఈసల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకతీతంగా వేయాలి

## –సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.

**చింతకాని సూర్య మేజర్ న్యూస్.....**



ఇందిరమ్మ కమిటీలను రాజకీయాలకతీతంగా ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల పరిధిలో సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వత్సవాయి జానకి రాములు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులను గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయటం ద్వారా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కమిటీల ద్వారానే ఎంపిక చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ కమిటీ లబ్ధిదారులను రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీ ని కూడా రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేస్తే లబ్ధిదారుల ఎంపిక కూడా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపికలో పక్షపాతం లేకుండా కమిటీ ఎంపిక చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులకు అన్యాయం జరిగిన అనార్హులకు న్యాయం జరిగిన తమ పార్టీ ఆందోళనకు వెనకాడదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లాగా జండా పట్టుకున్న వారికి ఇల్లు ఇస్తమని నిరుపేదలకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని ఆ తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా అందించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ స్పష్టంగా హామీ ఇచ్చిందని ఆ హామీ పూర్తిస్థాయిలో అమలు చేయడ.

# సి యం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 24 :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల ఆదేశాను సారంగా పెద్ద కోరుకొండి గ్రామ ంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు మర్సకట్ల బాలరాజు వేమిరెడ్డి వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో మంగళవారం సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఆ గ్రామ లబ్ధిదారులకు అందజేశారు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారుల్లో గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి బండి పుల్లయ్య మాదాస్ నాగరాజు లకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు మర్సకట్ల బాలరాజు వేమిరెడ్డి వెంకటరెడ్డి బండి శ్రీను గోపారం మురళీ ఎస్కే సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎస్సీ స్మశాన వాటికకు కొత్త సిసి రోడ్డు ..

## రోడ్డు కొలతలు వేస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

కారేపల్లి అక్టోబర్22) సింగరేణి గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటికకి వెళ్లే దారి ఇబ్బందిగా ఉండడంతో స్థానిక ప్రజలు వెళ్లడం ఇబ్బందికరంగా ఉండడంతో ఈ సమస్యను స్మశాన వాటిక యొక్క అభివృద్ధి కోసం స్థానిక కాంగ్రెస్ నాయకుడు మేదరి వీర ప్రతాప్(టోనీ)వైరా స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లగా వారి యొక్క ఆదేశంతో ప్రకారం మంగళవారం ఉదయం కొత్త సిమెంటు రహదారి కోసం స్థానిక నాయకుల సహాయంతో కొలతలు వేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎస్సీ నాయకులు మేదరి టోనీ ఆదెర్ల రామ ులు మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో నిరుపేదలకు చీరల పంపిణీ..

## మైనార్టీ నాయకుడు ఎస్కే గౌస్ ఉద్దీన్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్22) సింగరేణి గ్రామపంచాయతీలో మంగళ వారం కొందరికి తన వంతు సాయంగా నూతన వస్త్రాన్ని పంపిణీ చేసిన మైనార్టీ నాయకులు.పంచాయతీలోని నిరుపేద కుటుంబాలకు దీపావళి పండుగ సందర్భంగా 50 కుటుంబాలకు చీరలు పంపిణీ చేయనున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ పండుగనాడు నిరుపేద కుటుంబాలలో ఆనందాన్ని చూడాలని పేదలకు సాయం చేయనున్న గౌస్ ఉద్దీన్.ఈ కార్యక్రమంలో సోమందల రాములు కలియుల్లా ఖాన్ ముతా మేస్త్రిరి కొప్పుల వెంకటమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి సి డిపో పరిధిలోనీ కమర్షియల్ షాపులకు టెండర్ల ఆహ్వానం

## – డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి.

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సత్తుపల్లి డిపో పరిధిలోని సత్తుపల్లి, వి.య్యం బంజర, అశ్వరావుపేట బస్టాండ్లలో ఉన్న కమర్షియల్ షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బస్టాండ్ లో ఉన్న 13 షాపులకు (ఏ క్లాస్) ఆన్లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానించినట్లు తెలిపారు. అదేవిధంగా అశ్వరావుపేట లో4 షాపులకు,(బి క్లాస్ వి ఎం బంజర లో నాలుగు షాపులకు బి క్లాస్ మ్యానువల్ అప్లికేషన్ ఆఫీస్ పనివేళల్లో ఆఫీస్ సూపర్డెంట్ కి సమర్పించవలెను. ఆసక్తి కలవారు అక్టోబర్ 22 నుండి నవంబర్ 6 తేదీ వరకు అధికారిక వెబ్సైట్ Tgsrtc. telangana. gov.i n,(Tenders) లొ టెండర్ వేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9963507506, 9866619189 లను సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

# ప్రభుత్వం,మత్స్య సంఘాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 22) తెలంగాణ ప్రభుత్వం ఉచిత చాప పిల్లల పంపిణీ. మండలానికి జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంబ ంధిత సంఘాలకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టారు.ఈ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా మత్స్యశాఖ అధికారి జి విశ్వ ప్రసాద్, ఎంపీడీవో సురేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఉచితంగా వస్తున్న చేప పిల్లలను మత్స్యకారులు చెరువులలో, కుంటలలో పోసుకొని లబ్ధి పొందాలని సూచించారు. మండలంలో 24 మత్స్యశాఖ సంఘాలకు గాను 57 చెరువులకు గాను ఐదు లక్షల 68 వేల ఎనిమిది వందల అరవై ఈ చేప పిల్లల వచ్చినట్లు ఎంపీడీవో సురేంద్ర తెలిపారు.కట్లు,రవ్వులు,బంగారు తీగ జాతికి చెందిన చేప పిల్లలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎఫ్ఓ దొంతు సరిత,ఫిషర్ మాన్ లక్ష్మణ్, నవీను పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంటను... ఇంటికి తీసుకొచ్చేది ఎలా?

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**



గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో అధికారులు చేసిన తప్పిదాలతో తమ పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయిందని, ప్రస్తుతం పంట చేతికొచ్చిన సమయంలో, వరి కోత మిషన్ సైతం, పొలాలకు వెళ్లేందుకు వీలు లేకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు చేపట్టారని, చేతికొచ్చిన పంటను ఇంటికి తీసుకొచ్చే మార్గం చూపేవరకు గ్రీన్ ఫీల్డ్ పై వాహనాల తిరగనియ్యమని వేంసూరు రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే పై సోమవారం ధర్నా నిర్వహించి, వాహనాలను అడ్డుకున్నారు. స్పందించిన కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సద్దుమణిగరు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పిర్యాదుతో కదలిన యంత్రాంగం.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

స్థానిక చింతకాని మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీ లో ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మా ణానికి వ్యతిరేకంగా సోమవారం రోజున గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి లో తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఇందుకు గాను జిల్లా అధికారులు తహసీల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇరువురు ని నాలుగు రోజులలో నివేదిక ఇవ్వమని తెలపగ మంగళవారం రోజున తహసీల్దార్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇరువురు సంబంధిత ప్రదేశమును సందర్శించి గ్రామస్థులతో సమస్య పరిష్కారం కోసం మాట్లాడినారు అందుకు గాను గ్రామస్తులు గ్రామానికి దూరంగా నిర్మించి ప్రజా ఆరోగ్యం కాపాడాలని కోరగా అందుకు గాను సంబంధిత అధికారులు పంచనామా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఖమ్మం ప్రధాన ఆస్పత్రికి అధిక నిధులు తీసుకొస్తా

**-ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**-హాస్పిటల్ పరిశీలన, మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులతో భేటీ**

ఖమ్మం: ఉభయ జిల్లాల ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యం అందించేలా ఖమ్మంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హాస్పిటల్ ను సందర్శించి.. వార్డులను పరిశీలించారు. పై కప్పు కురుస్తుందని తెలుసుకొని అక్కడికి వెళ్లి చూశారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ చాంబర్లో వైద్యులతో సమావేశమయ్యారు. 570 బెడ్లు ఉండి, రోజుకు 2000 మంది ఓపీ పేషంట్లు వస్తున్నారని ఈ సందర్భంగా వారు ఎంపీకి తెలిపారు. వైద్య విధాన పరిషత్ వైద్య కళాశాల ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేరని వివరించారు. స్పందించిన ఎంపీ రఘు రాం రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి, హెల్త్ మినిష్టర్ దృష్టికి తీసుకెళ్లి అధిక



నిధులతో అభివృద్ధి పనులు చేయిస్తామన్నారు. హాస్పిటల్ అవసరాల కోసం నాలుగు ఫ్రీజర్లను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అలాగే టీఎస్ ఎంఎస్ఐడీసీ సంస్థ ఇంజనీర్తో ఎంపీ ఫోన్లో మాట్లాడి..త్వరితగతిన మరమ్మతులు చేపట్టి, రోగులకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, చావా శివరామకృష్ణ, నాయకులు మిక్కిలినేని నరేందర్, ఇమామ్ భాయ్ , దుంపల రవి, రామకృష్ణా రెడ్డి, శ్రీఖళా, పాల్గొన్నారు.

# మత్తుతో జీవితం చిత్తు

**- సీ.పీ. సునీల్ దత్**

**-మాదకద్రవ్య నియంత్రణ అవగాహన సదస్సు లో పాల్గొన్న సీ పీ సునీల్ దత్, ఎసిపి రఘు**

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:

యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మత్తు పధార్ధాలకు అలవాటు పడిన వారితో పాటు వారి తల్లిదండ్రులకు మత్తు పదార్థాలతో కలిగే దుష్ప్రయోజనాలపై సత్తుపల్లి పోలీస్టేషన్ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గత నెలలో గంజాయి సప్లై చేస్తూ పట్టుబడిన కేసులో నిందుతులను విచారించగా సత్తుపల్లి ప్రాంతాలలో కొంతమందికి గంజాయి సప్లై చేసినట్లు తెలిసిందని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయి సేవించిన వారందరిని గుర్తించి వారితో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ , అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారి అత్యంత భయంకరమైన వ్యసనమని, మత్తు పదార్థాలు, గంజాయి లాంటివి శరీరానికి హానిచేయడంతో పాటు జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తాయని చెప్పారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరమయ్యాయని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటివి సేవించడం వల్ల మత్తులో విచక్షణ కోల్పోతారని.. ఆ సమయంలో ఎటువంటి అనార్థాలకు పాల్పడుతారో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఆ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కార్యక్రమం మంచి మార్గమని అన్నారు. మాదక





ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది తెలియజేశారు. గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.ఆనంతరం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణా నియంత్రించాలని, దొంగతనాలు కట్టడికి రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు, సిఐ కిరణ్ , వేంసూరు , పెనుబల్లి, కల్లూరు ఎస్సైలు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**– తండ్రి కూతురు మృతి**

**– కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు**

**– కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పిడుగుపాటు తండ్రి కూతురును బలిగొన్న విషాద సంఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు మద్దులపల్లి గ్రామానికి చెందిన చింతల లింగస్వామి (58), కుమార్తె చింతల కావేరి (18) తమ పత్తి చేనులో కలుపు తీస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో వర సమీపంలోనే పిడుగు పడింది. దీంతో తండ్రి కూతురు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకొని తండ్రి కూతురు మృతి చెందిన తీరని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. కూతురు కావేరి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. దసరా సెలవులకు వచ్చి తండ్రికి చేదోడువాదోడుగా ఉన్నందుకు కలెక్ట్ చేసేందుకు చేనుకు వెళ్ళింది. అయితే ఆమె మృతి చెందడంతో తోటి విద్యార్థులు సైతం గుండెలు పిక్కటిల్లేల విలపించారు. కాగా స్థానికులు కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, కామేపల్లి తహసీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై బి. సాయికుమార్ లకు సమాచారం అందజేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద తీరును పరిశీలించారు. అనంతరం తండ్రి కూతురు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రీ కూతురు పిడుగుపాటుతో ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాయాలు అలుముకున్నాయి. గ్రామస్తులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. పిడుగు పడతావ్ నువ్వు చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తుల కోరారు. కాగా మృతునికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

# పంటలను పరిశీలించిన అధికారులు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని ఎర్రగడ్డతండా, కొత్తూరు మరియు నరసింహులగూడెం గ్రామాలలో వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరిలో బ్యాక్టీరియా, ఎండాకు తెగుళ్లు, పంటలను ఆశీస్తున్నాయ న్నారు. దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు, ప్లాంటా మైసిన్ 0.2 గ్రాముల మిశ్రమాన్ని లీటర్ నీటిలో కలిపి పంటలకు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. వరిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. వరిలో ప్రస్తుతం బ్యాక్టీరియా, ఎండాకు తెగుళ్ల గమనించామని, అధిక మోతాదులో నత్రజని, సంబంధిత ఎరువులు వాడటం కూడా కారణమన్నారు. నత్రజని ఎరువులు తెగుళ్ళు సోకిన పొల ంలో వేయడం నిలిపివేసి, ఎకరానికి 5 కిలోల పొటాష్ ఎరువులను వేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ ఏ ఇ వో మానస మరియు రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**-పోలీస్ అమరవీరుల త్యాగాలను ఆశయాలను కొనసాగిద్దాం**



వైరా.సూర్యమేజర్ న్యూస్:ు

పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వైరా మండల కేంద్రంలో వైరా లయన్స్ క్లబ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి వారికి నివాళులర్పించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చిం తోజు నాగేశ్వరరావు ఎస్సై భాగ్యరాజ్ మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ వాన పగలు రాత్రి తేడా లేకుండా కుటుంబంతో కలిపి జరుపుకునే పండుగలు కూడా వదులుకొని ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి సంఘవిద్రో శక్తులపై పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి గౌరవించడం చూపించడం మనందరి బాధ్యత అని అన్నారు పోరాడి చనిపోయిన పోలీసులు త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ షేక్ లాల అహ్మద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

SWARNA BHARATHI
INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)
UGC -Autonomous
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002
Private Un-Aided Non-Minority Institution

TGPGECET SPOT ADMISSION NOTIFICATION FOR M.TECH.(C.S.E.)
FOR THE ACADEMIC YEAR 2024-25

Applications are invited for the SPOT admission into **I Year M.Tech. (C.S.E.).** course for the leftover **Seats 02** in Nos. after TGPGECET – 2024 counseling, for the Academic Year 2024-25.

The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website **www.sbit.ac.in/spot_admissions**. Candidates may attend for the SPOT admissions with all original certificates at **11 A.M.** on **30.10.2024** (Wednesday) at Main Block, SBIT college office. Tuition Fee Rs. **57,000/-**.

**Eligibility Criteria:**

The candidate should have passed **B.E./B.Tech. /AMIE in CSE/ CSIT/Electronics & Computers Engg. /IT /Computer Science and Systems Engineering** (or) equivalent with **50% for OC and 45% for reserved categories**.

Admissions will be made strictly as per the guidelines of TGPGECET-2024. For further information please contact admission section.

Date: **22-10-2024**

Dr. G. Raj Kumar, M.Tech., Ph.D.
Principal

Sri G. Krishna, M.Sc., M.Ed.
Chairman

Mobile: **9396888826**, Ph.No. **8712112331**, **8712712331**, **www.sbit.ac.in; principal@sbit.ac.in**

## పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి

# అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలి





- నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం
- పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి
- నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్ న్యూస్)–** న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లోరి కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశంలో ఎస్పి పాల్గొని మాట్లా డారు.. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు కేసులు వివరాలను, వాటి పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొత్త కొత్త టెక్నాలజీలతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల ఖాతాల నుండి నగదు మాయం చేస్తున్నారు. ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా బాధ్యతగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. దొంగతనం కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలకు అనునిత్యం అవగాహనా కార్య క్రమాలను ఏర్పాటు చేస్తూ వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవిం చే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. గుట్కా, మట్కా, జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని సూచించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి కదిలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహి ళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులందరూ తమ క్రింది స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు వ్యక్తిగత జీవితంలో మరియు ఉద్యోగ జీవితంలో ఒత్తిడిని తగ్గించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో ఫింగర్ ప్రింట్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన చంద్రుగొండ ఎస్సై స్వప్నను అభినందించారు. ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి

- ప్రగతి పథం సకల జనహితం మన ప్రజా ప్రభుత్వం
- నూతన సిసి రోడ్లను ప్రారంభించిన పినపాకఎమ్మెల్యే వెంకటేశ్వర్లు





**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రజా ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యమవు తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మండల ంలోని రేగళ్ల గ్రామపంచాయతీ, సమత్‌బట్టుపల్లి గ్రామంలో అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే పాయం పంచాయతీ సమీక్ష సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులతో ప్రజల సమక్షంలో మాట్లాడి ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో ప్రభుత్వం ప్రారంభించిన గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. అలాగే పంచాయతీలలో నీటి సరఫరా గురించి కరెంటు సమస్యల గురించి, ఇరిగేషన్ విద్య వైద్యం అన్ని సమస్యలను అధికారుల దృష్టిలోకి తెచ్చి వారంలోగా అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అలాగే కొత్త ఫ్యామిలీ కార్డు సర్వే జరుగుతుందన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇప్పించే బాధ్యత తనదని చెప్పినారు.

అలాగే ప్రజలకి ఎలాంటి కష్టం రాకుండా అధికారులతో పనులు చేపిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూసుకునే బాధ్యత తనే చూసుకుంటామని ప్రజ లకు హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎమ్మె ల్యే పాయంకు వినతి పత్రం అందజేశారు. తక్షణమే అధికారులకు త్వ రగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కరక గూడెం కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్ష ుడు సయ్యద్ ఇక్బాల్, హుస్సేన్, మాజీ సర్పంచులు పోలేబోయిన తిరుప తయ్య, శ్రీవాణి, తోలెంనాగేశ్వరరావు, ముఖ్య కార్యకర్తలు గొగ్గల రవి, ఎర్ర సురేష్, జలగం కృష్ణ, చందా శ్యాంసుందర్, పోలబోయిన రామా రావు, చందా నాగే శ్వరరావు, ఫునేం బిక్షపతి, పడిగే సమ్మయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీల్లో బంగారు పతకం

- జాగిలం "జూనో" ను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు





**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 16 నుండి 19వ తారీకు వరకు హైదరాబాద్, తెల ంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్–2024 పోటీల్లో పేలుడు పదార్థాలు (ఎక్సప్లోజీవ్స్)ను కనిపెట్టే విభా గంలో జిల్లా పోలీస్ జాగిలం జూనో బంగారు పతకాన్ని సా ధించింది. ఈ మేరకు మంగళ వారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ జాగిలం జోనోను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో మొత్తం 21 పోలీస్ జాగిలాలు పాల్గొనగా అందులో "జూనో" అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషంగా ఉందని ఎస్పీ తెలియజేశారు. జూనో హ్యాండ్లర్ హుస్సేన్‌ను కూడా ప్రశంసించారు. ఇదే విధంగా జాతీయస్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి బంగారు పతకాన్ని సాధించే విధంగా శిక్షణను ఇప్పించాలని సూచించారు. ఈ విధంగా బంగారు పతకం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు జూనోకు ఎస్పీ రివార్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఆర్ఎస్సై శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో గల వైరా– జగ్గయ్యపేట ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మార్కెటింగ్ చెక్ పోస్టు వద్ద అంతర్రాష్ట్ర ధాన్యం తనిఖీ చెక్ పోస్ట్ ను మంగళవారం తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, సివిల్ సప్లై డీటీలు రామచంద్ర సత్యనారాయణలు, ఎస్సై మధుబాబు ఆర్ఐ లక్ష్మణ్ లు ప్రారంభించారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టడి చేయడమే లక్ష్యంగా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశామన్నారు.

## ఎస్ ఎ ఆర్ రైస్ మిల్లును సీజ్ చేయాలి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

ప్రభుత్వాన్ని మోసం చేసి 81 కోట్ల రూపాయల ధాన్యం కుంభకోణం చేసిన ఎస్ ఎ ఆర్ రైస్ మిల్లును సీజ్ చేసేవరకు ఒప్పుకునేది లేదని రైతు రైతు సంఘం మండల బాధ్యులు దొడ్డపునేని.కృష్ణార్జుంటావు ఒకప్రకటనలో ప్రభుత్వాన్ని ఏచ్చరించారు.కుంభకోణం చేసిన ధాన్యాన్ని తిరిగి రికవరి చేయాల్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ధర్నా లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు.రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొంటున్నారని వైరా, కొణిజర్ల, ఎన్కూర్ మండల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడుగా తిరుపతి గోవిందరావు...,



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ ఐఎన్టియుసి మండల అధ్యక్షులుగా రామకృష్ణా పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు ను హమాలీల ఐఎన్టియుసి పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ అధ్యక్షుడు మిరియాల నరసింహారావు ఆద్వర్యంలో షుమారు 200 మంది ఐఎన్టియుసి కార్మిక సంఘం సభ్యులు తిరుపతి గోవిందరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్ సభ్యుల కు ఎలాంటి ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని ఆయన కార్మికుల కు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూము అంజయ్య, గాదె రామారావు, పందిళ్ళపల్లి మాజీ ఎంపి టి సి ఓర్సు వీరభద్రం, బత్తుల కొండలరావు, వంగూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మంచి ఉత్పత్తులను అందించే లక్ష్యంతో ముందుకు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతులకు మంచి ఉత్పత్తులను అందించే లక్ష్యంతో నాట్కో కంపెనీ ముందుకు వచ్చిందని కంపెనీ ఇండియా సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ నర్సయ్య అన్నారు. మండలం లోని రాయగూడెం గ్రామం వద్ద మంగళవారం రైతులకు అవగాహేన సదస్సు ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నాట్కో ఉత్పాదనలు అన్నింటి కంటే క్వాలీటీ అందించనున్నట్లు తెలిపారు.పంటల సంరక్షణ ద్వేయంగా కంపెనీ కొత్త ఉత్పత్తిని ప్రారంభించినట్లు పేర్కొన్నారు .రైతులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని ఉత్పాదనలు తీసుకొస్తామని అన్నారు. నాణ్యతలో ఎక్కడా కూడ రాజీ పడకుండా తయారు చేసినట్లు పేర్కొన్నారు. అన్ని పంటలలో వచ్చే తెగుళ్ల ను నాశనం చేస్తుందని అన్నారు.ఈ ఉత్పత్తులు రైతులకు ఎంతో మేలు జరుగుతాయని అన్నారు. కావునా రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు,తెలంగాణ మార్కెటింగ్ మేనేజర్ సుధీర్ సోమ,ఖమ్మం ట్రెజరర్,మేనేజర్ మరియు డిస్ట్రిబ్యూటర్లు రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి మద్దతు ధర కల్పిస్తుంది

### -కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**



:నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి మద్దతు ధరలను కల్పించడం తోపాటు రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రధానంగా పత్తి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా తెలంగాణ వ్యాప్తంగా సిసిఐ కేంద్రాలు (ప్రతి కొనుగోలు కేంద్రాలు) ప్రారంభించి నందుకు బిజెపి కిసాన్ మోర్చా రైతుల పక్షాన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తునామన్నారు. మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి మొదటి రకం పత్తికి 7521 మద్దతు ధర నిర్ణయించడం హర్షనీయమని. రైతు పండించే ఏ పంటకు బోనస్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధిత మంత్రులు సిసిఐ కొనుగోలు కేంద్రాలలో హడావుడి చేస్తూ రైతులను ఉద్ధరిస్తున్నట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరమని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి రైతులను ఆదుకోవడం కోసం మంచి మద్దతు ధర ప్రకటించడంతోపాటు సీసీఐ ద్వారా కొనుగోలును ప్రారంభించిందని . రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ అధికారులను అప్రమత్తం చేసి దళారులు వ్యాపారుల చేతిలో పత్తి రైతులు మోసపోకుండా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర రైతుకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈసారి సిసిఐ కేంద్రంలో ప్రతి కొనగోలు విషయంలో రైతుకు ఏదైనా ఇబ్బంది కలిగితే నేరుగా ఫిర్యాదు చేసేందుకు గ్రీవెన్స్ సెల్ నెంబర్ ని కూడా ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సీసీఐ అధికారులకు సూచించినట్లు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో వడ్లకు 500 బోనస్ ఇస్తానని చెప్పి సన్న వడ్లకు మాత్రమే ఇస్తానని పేర్కొనడం విచారకరమని సన్న వడ్లకు ఎం.ఎస్.పి ధర కంటే రైతులకు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముకునే అవకాశం ఉంటుందని అందరికీ తెలుసని అందుకే రాష్ట్ర ప్రభుత్వం దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వకుండా తప్పించుకోవాలని చూస్తుందని పేర్కొన్నారు రుణమాఫీ విషయంలో కూడా శాసనసభ ఎన్నికల సమయంలో చేసిన హామీని తుంగలో తొక్కి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు ఖరీఫ్ ముగిసే దశకు వచ్చినా రైతు భరోసా ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేస్తున్న సిసిఐ కేంద్రాల వద్ద హడావుడి చేయడం హాస్యాస్పదమన్నారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉన్నదని అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి మద్దతు ధర ఇవ్వడంతో పాటు ప్రధానంగా పత్తి విషయంలో చివరి క్వింటాల్ వరకు మద్దతు ధరకే సీసీఐ కేంద్రాల ద్వారా కొనేందుకు కార్యాచరణ చేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న మార్కెటింగ్ శాఖ అధికారుల ద్వారా దళారుల ప్రమేయాన్ని నివారించి కేంద్రం ఇస్తున్న మద్దతు ధర రైతులకు అందేట్టుగా చూడాలని కోరారు బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, గతంలో మునుపెన్నడూ లేని విధంగా జిల్లాలో బిజెపి సభ్యత్వం రికార్డ్ స్థాయిలో నమోదవుతున్నదని ఖమ్మం జిల్లాలో లక్ష మందిని ఆన్లైన్ ద్వారా సభ్యత్వం చేయించాలని లక్ష్యాన్ని పెట్టుకోగా ఇప్పటికే 50,000 ఆన్లైన్ ద్వారా సభ్యత్వం పూర్తయిందని ఈ నెలాఖరుకు జిల్లా నాయకత్వం సమిష్టిగా లక్ష సభ్యత్వాన్ని పూర్తి చేసుకుంటుందని గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు , మందా సరస్వతి,ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమ గాని ఎల్లారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

### -పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ,సూర్య బ్యూరో**



యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మత్తు పధార్ధాలకు అలవాటు పడిన వారితో పాటు వారి తల్లిదండ్రులకు మత్తు పదార్థాలతో కలిగే దు ష్ప్రయోజనాలపై సత్తుపల్లి పోలీస్టేషన్ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....గత నెలలో గంజాయి సప్లై చేస్తూ.. పట్టుబడిన కేసులో నిందుతులను విచారించగా సత్తుపల్లి ప్రాంతాలలో కొంతమందికి గంజాయి సప్లై చేసినట్లు తెలిసిందని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయి సేవించిన వారందరిని గుర్తించి వారితో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ , అవగాహన కల్పించే ందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా డ్రగ్స్ మహమ్మారి అత్యంత భయంకరమైన వ్యసనమని, మత్తు పదార్థాలు, గంజాయి లాంటివి శరీరానికి హానిచేయడంతో పాటు జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తాయని చెప్పారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి బారిన పడి ఎంతో మం ది జీవితాలు దుర్భర మయ్యాయని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటివి సేవి ంచడం వల్ల మత్తులో విచక్షణ కోల్పోతారని.. ఆ సమయంలో ఎటువంటి అనార్థాలకు పాల్పడుతారో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఆ క్షణం చేసే తప్పుతో జీవితాంతం పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడుచుకోవడానికి ఈ కార్యక్రమం మంచి మార్గమని అన్నారు. మాదక




ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది తెలియజేశారు. గంజాయికి అలవాటు పడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందించడం జరుగుతుందని మీ చుట్టుపక్కల లేదా మీ యొక్క గ్రామాల్లో ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన పరిస్థితి ఉంటే వారి యొక్క వివరాలను తెలపాల్సిందిగా సూచించారు.గంజాయి అక్రమ రవాణా చేయడంతో పాటు మత్తు పదార్థాలు వినియోగాన్ని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.ఆనంతరం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణా నియంత్రించాలని, దొంగతనాలు కట్టడికి రాష్ట్ర సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు కార్యక్రమంలో కల్లూరు ఏసీపీ రఘు, సిఐ కిరణ్ పాల్గొన్నారు.

# డీసీసీబీ పరిధిలో రూ.250 కోట్ల రుణాలు పంపిణీ

### -జిల్లాలో కొత్తగా మూడు బ్రాంచిలు ఏర్పాటుకు చర్యలు
### -డీసీసీబీ సీఈవో వి.వసంతరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలో రూ.250 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు డీసీసీబీ సీఈవో వి.వసంతరావు తెలిపారు. మండలం లోని పైనంపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో మంగళవారం నూతన సభ్యులకు రుణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని అన్ని బ్రాంచిలలో దాదాపు 70 వేల మంది రైతులకు రూ.250 కోట్ల ను అందించినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనార్ధం జిల్లాలో మూడు చోట్ల నూతనంగా బ్రాంచిలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చెరువుమాధారం (నేలకొండపల్లి), కందుకూరు (వేంసూరు), కరుణగిరి(ఖమ్మం రూరల్) లలో డీసీసీబీ బ్రాంచిలను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.సంఘాల బలోపేతం కోసం డీసీసీబీ అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంఘాల బలోపేతం కోసం డిసిసిబి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



అన్ని సంఘాలు జిల్లాలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. అందుకు పాలకవర్గం సభ్యులు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు .దాదాపు 30 లక్షలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,డిసిసిబి మేనేజర్ ఇందు, సూపర్వైజర్ నాగప్రసాద్, సొసైటీ వైస్ చైర్మన్ కల్లకుంట్ల శ్రీను,పాలకవర్గ సభ్యులు విజయ్ భాస్కర్,వెంకట్రామయ్య బాలాజీ,శ్రీను, నాగేశ్వరరావు,భాస్కర్ రెడ్డి, సామెల్, సీఈఓ జగదీష్, మాజీ సీఈఓ వీరస్వామి, సిబ్బంది రాంబాబు,ప్రవీణ్,అనసూయ,రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### -విద్యార్థుల స్కాలర్షిప్ లను 20 వేలకు పెంచాలని కలెక్టర్‌కు వినతి
### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ఎస్టీ.బి. సి , ఈ.బి.సి,మైనారిటీ విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకుండా ఏళ్లు తరబడి జాప్యం చేస్తుందని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని కోరుతూ మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణ చారితో కలిసి కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కాలేజి కోర్సులు చదివే 20 లక్షల మంది విద్యార్థ్వులకు ఫీజులు, స్కాలర్ షిప్ లకు ఇవ్వటానికి బడ్జెటు లేదా అని ప్రశ్నించారు.ప్రభుత్వం వచ్చి పది నెలలు గడిచిన కూడా విద్యార్థుల స్కాలర్షిప్ ఇవ్వకపోవడం చాలా దారుణం అని అన్నారు. కనీసం కొనసాగుతున్న స్కీంల కు కూడ బడ్జెట్ ఇవ్వడం లేదని,ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాలేజీ లెక్చరర్లకు జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదని, అద్దె భవనాలకు అద్దె చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు అప్పుల పాలై నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కులాలు చదువుకోవడానికి ఫీజులు ఇవ్వకుండా స్కాలర్ షిప్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని, ఇంజనీరింగ్,ఎంబీఏ,ఎంసీఏ,పీజీ,డిగ్రీ,ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీమును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్.టి,ఎస్.సి,మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగానే బిసి,ఈబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇంజినీరింగ్, ఫార్మసి, మెడికల్,



పి.జి., డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు సగం ఫీజులు మాత్రమే మంజూరు చేస్తున్నారు అని మిగితా ఫీజులు కట్టలేక చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారు అని మొత్తం ఫీజులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి అదనంగా 150 కోట్లు మాత్రమే భారం పడుతుంది అని పెరిగిన ధరల ప్రకారం డే స్కాలర్స్ స్కాలర్ షిప్స్ ను సంవత్సరానికి రూ.5500 నుంచి 20 వేలకు పెంచాలని శ్రీనివాస్ పేర్కొన్నారు. గత 8 సంవత్సరాల కాలంలో నిత్యవసర ధరలు, పప్పు, నూనెలు, కూరగాయలు, ఇతర ఆహార వస్తువుల ధరలు, ఇంటి అద్దె రెండు నుంచి నాలుగు రెట్లు పెరిగాయని, పెరిగిన ధరల ప్రకారం స్కాలర్షిప్ లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విదేశీ విద్యాకు అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, స్టేలియా లో చదివే విద్యార్థులందరికి రూ. 20 లక్షల "స్టై ఫండు" మంజూరు చేయాలని,బి.సి. కాలేజి హాస్టళ్లకు, గురుకుల పాటశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని , ఐ ఐ టి. ఐ ఐ ఎం కోర్సులు చదివే వారికీ ఫీజు రియంబర్స్ మెంట్ పథకం అనులు చేయాలని కోరారు. బి.సి స్టడీ సర్కిల్ బడ్జెట్ ను 200 కోట్లకు పెంచాలని అన్ని ఉద్యోగ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని కోచింగ్ వారికి న్లకు 5వేల స్టై ఫండ్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు,ఖమ్మం నగర అధ్యక్షులుగద్దె వెంకటరామయ్య, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి కే నాగేశ్వరరావు, బలుసుపాటి ధనేశ్వరరావు, వెంకటేశ్వర తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముభరక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన

### :-ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



వైరాసూర్యమేజర్ న్యూస్:- వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమంగళవారము ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా 33 కళ్యాణ లక్ష్మి షాది ముభరక్ చెక్కులు మరియు 33 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చెయ్యడం జరిగింది. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయం ఇంట్లో ఉన్న ఆడపడుచుకు వివాహం చేసి కానుకగా అందిస్తున్న ఈ సహాయం వారికి ఎంతగానో తోడ్పడుతుందని ఆశిస్తున్నాను.అదేవిధంగా నిరుపేద ప్రజలు వైద్య ఖర్చుల నిమిత్తం వేద హాస్పిటల్లో చికిత్స చేయించుకొని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి హాస్పిటల్స్ ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద అందించడం పేదలకు ఎంతగానో తోడ్పడుతుందని ఆశిస్తున్నాను.ఈ కార్యక్రమం లో తాసిల్దార్ శ్రీనివాసరావు,మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, రాంపుడి రోశయ్య, పాలేటి నరసింహారావు, బొళ్ల గంగారావు, సూర్యదేవర శ్రీధర్, ఇటుకల మురళి, నరమనేని అశోక్ , మట్టూరి కృష్ణారావు , మంచాల జయరాజు, షేక్ సైదా, శీలం చంద్రశేఖర్ రెడ్డి , వేముల పుల్లారావు, వేల్పుల రామారావు, బండి వెంకటేశ్వర్లు, జవాజి నాగరాజు, దూదిపాల కిషోర్ , మల్లు రామకృష్ణ, రాచర్ల రామారావు , దుగ్గిరాల శ్రీనివాసరావు, తుమ్మల సత్యం, కూరాకుల ప్రసాదు, నాగన్న బోయిన కృష్ణ , వెంగలి కృష్ణ , పటాన్ జాన్ , జె.వి.ఆర్ , కొల్లి కొండ వీరభద్రం,పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంటను... ఇంటికి తీసుకొచ్చేది ఎలా?



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో అధికారులు చేసిన తప్పిదాలతో తమ పొలాల్లోకి వెళ్లేందుకు దారి లేకుండా పోయిందని, ప్రస్తుతం పంట చేతికొచ్చిన సమయంలో, వరి కోత మిషన్ సైతం, పొలాలకు వెళ్లేందుకు వీలు లేకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు చేపట్టారని, చేతికొచ్చిన పంటను ఇంటికి తీసుకొచ్చే మార్గం చూపేవరకు గ్రీన్ ఫీల్డ్ పై వాహనాల తిరగనియ్యమని వేంసూరు రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే పై సోమవారం ధర్నా నిర్వహించి, వాహనాలను అడ్డుకున్నారు. స్పందించిన కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సద్దుమణిగరు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రలో ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు..

### -ఎన్నికలో హామీల జాప్యంతో పెరుగుతున్న అసహానయిసీపీఐ(ఎం)



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్22)దేశంలో రాష్ట్రంలో ప్రజాఉద్యమాలతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను అడ్డుకోవచ్చని ప్రజావ్యతిరే విధానాలపై ప్రజాఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు. మంగళ వారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో దాసరి మల్లయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈసమావేశంలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని మరచి మతతత్వ పోకడలతో ప్రజల మధ్య ఉద్రిక్తలు పెంచుతుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యుడు సతమతమవుతూ మోడీ ప్రభుత్వం తీవ్ర వ్యతి ేంకత వస్తుందన్నారు.దాని నుండి దారిమళ్లించటానికి బీజేపీ మతరాజకీయాలను రాజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో జాప్యంతో లబ్ధిదారులలో అసహానం పెరుగుతుందన్నారు. రైతు భరోసా,రుణమాఫీపై స్పష్టమైన ప్రకటనలు రాక రైతులు పెడ్డుబడుల కోసం అవస్థలు పడుతున్నారన్నారు.వెంటనే రైతు భరోసా వేయాలని, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.పింఛన్ల పైకం పెంపు, మహిళలకు రూ.2500,ఇందిరమ్మ ఇండ్ల పక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. సీపీఐ(ఎం) మూడెండ్లకు ఒక సారి ప్రజాస్వామ్యయుతంగా గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు కమిటీలు ఎన్నుకుంటుందన్నారు.ఇప్పటికే గ్రామశాఖ అయ్యాయని,మండల మహాసభలు నిర్వహణకు సన్నహాకాలు చేస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 9,10 తేదిలలో మహాసభలను అమరజీవి దమ్మాలపాటి వెంకటయ్య నగర్‌లో అమరులు భూక్యా జగ్యా,రేపాకుల లాలయ్య ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మహాసభలకు సంబంధించి ఈనెల 25న సన్నహాక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేధావలు, ప్రజాసంఘాల నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే నరేంద్ర,నాయకులు వజ్జా రామారావు,సర్పంచ్ బానోత్ బన్సీలాల్, నాయకులు తేజావత్ చందర్,సైదులు, బన్సీ,. బాలు. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిరపలో తెగుళ్లు నివారించండిలా..

**– వ్యవసాయ శాఖ అధికారులు**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండల పరిధిలో రైతులు ఎక్కువగా మిరప పంటలను సాగు చేస్తుంటారు. ఈ పంట ప్రస్తుతం పూత, కాత దశలో ఉన్నది. ఈ పంటలో రైతులు తెగుళ్ల బెడదను ఎదుర్కొంటున్నారు. తెగుళ్లను ప్రాథమిక దశలోనే నివారించాలని. కూసుమంచి వ్యవసాయ శాఖ అధికారి తో కలిసి ఉద్యాన శాఖ. అధికారిపి . అపర్ణ మిరప తోటలను పరిశీలించారు. మిరప పంటలో ప్రస్తుతం ఎక్కువగా పూత ఈగ, రసం పీల్చే పురుగులు తదితర తెగుళ్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ పూత ఈగ ఆకుల కింది భాగంలో ఆశించి ముడుచుకపోవడం రసం పీల్చే పురుగులు వృద్ధి చెంది నష్ట పరుస్తుంటాయి. ఇవి ఎక్కువగా పంట పూత, పిందె దశలో ఆశించి కాయను ఎదుగకుండా చేయడంతో కాయలు ఎండి రాలిపోతుంటాయి. మొగ్గ దశలో ఆశిస్తే అండాశయం తెల్లగా ఉబ్బడం కాయలు గిడస బారి పోవడం కాయ సైజు తగ్గడం వంకరటింకరగా పెరిగి నష్టం కలుగజేస్తాయిఅని సూచించారు.తేమ ఎక్కువవైతే..భూమిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు కాపు దశలో ఉన్న మిరప పంటకు ఎండు తెగులు సోకుతుంది. మఖ్యంగా నీటి పారుదలలో హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు ఈ తెగులు కనిపిస్తుంది. ముందుగా తెగులు సోకిన మొక్కల పై భాగంలోని ఆకులు లేత పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తర్వాత ఆకులన్నీ ఎండి మొక్క చనిపోతుంది. కాండం మొదలు భాగాన్ని చీల్చి చూసిన



ప్పుడు గోధుమ రంగులో నిలువు చారలు కనిపిస్తాయి. శిలీంద్రం వల్ల సోకే ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండజమ్ చొప్పున కలిపి ఆ ద్రావణాన్ని వేర్లు తడిసేలా మొక్కల మొదళ్ల దగ్గర పోయాలి. రెండు కిలోల ట్రైకోడెర్మా విరిడెఫార్ములేషన్ 50 కిలోల పశువుల ఎరువులో కలిపి దానిపై నీరు చల్లి పాలిథిన్ కాగితాన్ని కప్పాలి. అబివృద్ధి చెందిన ఆ మిశ్రమాన్ని 15 రోజుల తర్వాత సాళ్లలో చల్లుకోవాలి. నీటి పార ుదలలో హెచ్చుతగ్గులు లేకుండా చూసుకోవాలి.ఈ కార్యక్రమంలో లో పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి. పి . అపర్ణ మరియు కూసుమంచి మండల వ్యవసాయ అధికారి R. వాణి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇస్లావత్ తండాలో... ట్రైనీ ఐఏఎస్‌ల పర్యటన విజయవంతంగా సాగుతుంది

**– కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు తీరు పరిశీలన**

**–గిరిపుత్రుల జీవన విధానం, సమస్యలపై అధ్యయనం**

**–ఫొటోలు, వీడియోలతో డాక్యుమెంట్**

**– అనేక విషయాలు తెలుసుకున్నామన్నా శిక్షణ సివిల్ సర్వేంట్లు**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలంలో ట్రైనీ ఐఏఎస్‌ల బృందాల పర్యటన విజయవంగా సాగుతుంది . రెండవ రోజు బృందం తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఇస్లావత్ తండాలో సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరాతీశారు. తండా ప్రజలతో మవే ుకమై వారి జీవన విధానం, సంస్కృతీ సాంప్రదాయాలపై అధ్యయనం చేస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నారు. శిక్షణ సివిల్ సర్వేంట్లు ఎదుర్కొన్న అనుభవాలు, విశేషాలతో డాక్యుమెంటరీని తయారు చేసుకుంటున్నారు. తండా ప్రజలతో సవ ూవేశం ఏర్పాటు చేసి వారి సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, గ్రామీణ జీవన విధానం, జీవనోపాధి, , ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, బియ్యంపై రాయితీ, గొర్రెల పంపిణీ, పోడు భూముల పట్టాలు, రైతుబీమా, విద్యుత్ రాయితీతో పాటు పలు అంశాలు, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో పర్యటిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.గ్రామాల్లో పల్లె ప్రగతిలో చేపట్టిన వైకుంఠధామం, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, హరితహారంలోని మొక్కలు, పల్లె పార్కులు, గ్రీన్ యార్డును పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఆదివాసులు





పండించే పంటలను పరిశీలించి వారు చేసే వ్యవసాయ విధానాన్ని ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంట్ చేసి భద్రపరుచుకుంటున్నారు .క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయడంతో తమకు భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుందని వివిధ రాష్ట్రాల శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం సభ్యులు చెబుతున్నారు. ఆదివాసీ జీవన విధానం ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు.వారితో పాటు స్థానిక ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్ , డిప్యూటీ తాసిల్దార్. నరసింహారావు. అగ్రికల్చర్ ఆఫీసర్ సీతారామరెడ్డి. ఏపీవో నరసింహారావు. పంచాయతీ కార్యదర్శి .అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

# రాహిల ఆధ్వర్యంలో వివిధ మదర్సాలలో ...అన్నం ఆశ్రమంలో ... అన్నదానాలు

**ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో)::** ప్రముఖ విద్యావేత్త , న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ కుమార్తె రాహిల ఇరం ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని వివిధ ఇస్లామిక్ ధార్మిక పాఠశాలలో , అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గల ఆశ్రమంలో అన్నదానాలు , ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అనుబంధ మాతా శిశు ప్రసూతి ఆస్పత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తన వివాహం సందర్భంగా కొన్ని సేవతత్పరత కార్యక్రమాలు చేపట్టాలని రాహిల అభిమతం మేరకు అన్నదానాలు , పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాలలో మహమ్మద్ అసద్ ,మటన్ అసోసియేషన్ అధ్యక్షులు మైనోద్దీన్ , జూనే ద్, రషీద్ , నస్ర, సద్ర తదితరులు పాల్గొన్నారు.





# రామిరెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన శీలం బ్రహ్మరెడ్డి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 24 :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యునిగా నియమించడం పట్ల మండల కిసాన్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి వర్షం వ్యక్తం చేశారు అనంతరం బ్రహ్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కూడా కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను అభిమానులను వెంటబెట్టుకుని రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఉన్నారని ఈ క్షణం వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ కార్యకర్తను విడలేదని అన్నారు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అభినందనీయమని బ్రహ్మారెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు బ్రహ్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ది సిట్ జన్ కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో చెక్కు పంపిణీ

**ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్ :::**




ది సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ ఖమ్మం శాఖలో సభ్యుడైన భూక్యా మోహన్ (38) ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందారు. అయన మరణించినందుకు గాను ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా గ్రామ వాసి కి ప్రమాద భీమా పథకం ద్వారా రూ 3లక్షల చెక్కు ను కుటు ంబ సభ్యులకు మంగళవారం బ్యాంకు అవతరణలో అందజేయడం జరిగింది. అకౌంట్ కలిగిన సభ్యులు అందరికీ ఈ ప్రమాద భీమా వర్తిస్తుందని బ్రాంచ్ ఆర్ ఎం గంగవరపు సాయి బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ కే సైదేశ్వర రావు, సిబ్బంది ప్రమోద్ కుమార్, రాజేష్, రాంగోపాల్, మహేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో పర్యటిస్తున్న శిక్షణ ఐఏఎస్‌లు

**–స్వయం సహాయక సంఘాల పనితీరుపై అసక్తి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణ (అక్టోబర్22) మండలంలో శిక్షణ ఐఏఎస్ పర్యటిస్తున్నారు. ఐదు రోజుల పాటు రాజస్థాన్, డిల్లీ,మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాలకు చెందిన శిక్షణ ఐఏఎస్‌లు మండలంలో పర్యటించనున్నారు. మంగళవారం మండలంలోని ఆల్యాతండాలో స్వయం సహాయక సంఘం సభ్యుల తో శిక్షణ తేజస్విని తబాని,అనితామీనా, వైభవ్ మీనా,అల్టామాష్‌ఘాజీ,విపుల్ సింఘాల్ సమావేశమైనారు.సంఘాల మహిళలు స్వయం ఉపాధి తీసుకుంటున్న రుణాలు,లింకేజీ, స్త్రీనిధి రుణాలు వాటిని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు.తిరిగి ఎలా చెల్లిస్తున్నారో అడిగి తెలుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు,పాఠశాల లను సందర్శించారు.అంగన్‌వాడీ కేంద్రంలో ఇస్తున్న విద్య, పోష కాహారం పై ఆరా తీశారు.టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను పరిశీలించి అభినందించారు.శిక్షణ ఐఏఎస్‌ల వెంట ఎంపీడీవో సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్,పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, ఏపీవో సుధీర్, ఐకేపీ సీసీ లు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 23, అక్టోబర్ 2024

# సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌ది





### గత ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైంది

### కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మాట తప్పకుండ ఒకొక్కటిగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు.గత ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని,ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల్లో భాగంగా ఆడపిల్లల పెళ్లిళ్లకు వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో 13 మంది కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు 13 లక్షల 208 రూపాయల విలువ గల చెక్కులను పంపిణి చేసారు.14 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 3.39 లక్షల విలువ గల చెక్కులను అందించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడిఓ తాలూరి రవి, తహశీల్దార్ స్వాతి బిందు, ఆర్ఐ తిరుపతి రావు,ఎస్ఐ రాణా ప్రతాప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసుధన్ రావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, ధరవత్ రాంబాబు,వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, బానోత్ హత్తిరామ్, రామకృష్ణ నాయుడు, ధర్మరాజుల వెంకటనారాయణ, నిమ్మటూరి కనకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుగులోత్ ప్రియాంక, రాంబాబు, రామిశెట్టి నాగేశ్వరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మిరియాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికైనా దివ్యాంగురాలికి న్యాయం చేస్తారా ?

### ఓ దివ్యాంగురాలు ఓఅడబిడ్డ కన్నీటి గాధ కనికరించండి సారు..

### 3 చక్రాల బండి మూడేళ్లు తిరిగినా దొరకని న్యాయం

### నాకు న్యాయం చేయండి అంటూ రోదిస్తున్న దివ్యాంగురాలు

### న్యాయం చేసేది ఎవరు...? ఆదుకునే అధికారి లేరా...!

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)** – మూడు చక్రాల బండితో మూడేళ్లుగా దాదాపుగా పది నుండి 15 కిలోమీటర్లు ప్రయాణిస్తూ తిరుగుతున్న కనుకరించని అధికారులు. అది ఆమే స్థలమేఅని పంచాయతీ సెక్రటరీ దగ్గర నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి పోలీస్ డిపార్ట్మెంట్ కి తెలుసు కానీ ఎవరు ఆమెకు న్యాయం చేయలేకపోతున్నారు మరి ఎందుకు ? వికలాంగురాలుగా పుట్టడమేనా ఆమె చేసిన



తప్పు అదే కనుక నిజమైతే అది దేవుని తప్పిదమే. ఎన్నో సంవత్సరాలుగా ఒక వికలాంగురాలు కలెక్టర్ కార్యాలయం ఎమ్మార్వో ఆఫీస్ పోలీస్ స్టేషన్ ఫారెస్ట్ ఆఫీస్ కి తిరిగి తిరిగి అలసిపోయింది.ఇప్పుడైనా మా కాంగ్రెస్ గవర్నమెంట్ లో న్యాయం జరుగుతుందని ఆశతో ఆ వికలాంగురాలు పడుతున్న బాధ ఎవరికి కనిపించడం లేదు. ఉన్నవానికే విలువలిస్తున్న ఈ సమాజంలో ఓ వికలాంగురాలు సొంత స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా ఇల్లే కట్టుకుంటున్న పంచాయతీ సిబ్బంది గాని ఉన్నతాధికారులు గాని ఎవరు స్పందించకపోవడం ఏంటో అర్థం కాని పరిస్థితి.పూర్తి వివరాల్లోకి వెళితే జాటోత్ సామ్కు భర్త శ్రీను, వయస్సు 40, వృత్తి: గృహిణి దివ్యాంగురాలు కులము: ఎస్ టి-లంబాడి, ఊరు హర్య తండ గ్రామం, లక్ష్మీదేవిపల్లి మండలం, భద్రాది కొత్తగూడెం జిల్లా.భర్త వదిలివేసిన ఒంటరి మహిళగా జీవిస్తున్నా నాకు ఒక కుమారుడు సంతానము. నేను లోగడ తేది 03 జూన్ 2003 న హర్య తండ వాస్తవ్యులు బానోత్ రాజమ్మ బానోత్ సోమ్లు వద్ద లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ళ రెవిన్యూ పరిధిలోని హర్యతండ గ్రామంలో గల సర్వే నెంబర్ 123/ష, నందు మింజుమలె విస్తీర్ణం 8 కుంటలు భూమిని నేను కొనుగోలు చేసినాను.అట్టి భూమి నుండి నేను నా కుటుంబ అవసరాల నిమిత్తము 6 కుంటలు భూమిని అమ్మినాను. మిగిలిన 2 కుంటలు భూమిని నేను నా ఇల్లు నిర్మించుకోవడానికి ఉంచుకున్నాను. ఆ ఇంటి స్థలంలో ఇంటికి రేకులు వేసుకొంటున్న తరుణంలో, అదే గ్రామానికి చెందిన అజ్మీర కిషన్ తండ్రి .సామ్య అను వ్యక్తి యొక్క కొడుకులు అయిన అజ్మీర రాజా, అజ్మీర రవి అనే వారు ఆ స్థలం మాది అని నకిలీ దస్తావేజులు సృష్టించి, నాపై దాడి చేసి, నన్ను చంపుతామని బెదిరించడం జరిగింది. అప్పుడు నేను లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినాను. పోలీస్ వారు మా వివాదాని గ్రామ పెద్ద మనుషుల మధ్య తెల్చుకొమ్మని చెప్పినారు. గ్రామ పెద్దల సమక్షములో గ్రామపంచాయితీ వారు ఆ స్థలం 2 కుంటలు నాదే నని తీర్మానం చేసి ఇచ్చినారు. తర్వాత నేను మళ్ళీ నా స్థలంలో నేను ఇల్లు నిర్మించుకునే క్రమంలో పైన తెలిపిన వారు మళ్ళీ వచ్చి నాపై నా ఇల్లు కట్టదానికి వచ్చిన కూలీ వారిపై సైతం దాడి చేస్తున్నారు. మా కొడుకు వంశీ ని కూడా కొట్టినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నేను ఎప్పుడు ఇంటి నిర్మాణం చేపట్టిననూ వారు అడ్డుపడుతూ, నన్ను నా ఇల్లు కట్టే కూలీలను కూడా కొడుతూ దాడికి వస్తున్నారు. ఈ విషయమై నేను పలు మార్లు పోలీస్ వారికి ఫిర్యాదు చేసిననూ పైన తెలిపిన వారిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా, నేను పాల్వంచలో నివాసం ఉండటం వలన నాకు తెలియకుండా పైన తెలిపిన వారు నా ఇంటి స్థలాన్ని (2 కుంటలు) పొలంగా మార్చుకుని వ్యవసాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు తెలిసిన తర్వాత నేను వారిని అడ్డుకున్నాను. ఈ విషయమై నేను గత 3 సంవత్సరాల నుండి నేను పోలీస్ స్టేషన్ చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగుతూనే ఉన్నాను. మా గ్రామ పెద్దలు సర్పంచ్ కూడా ఆ భూమి నాదేనని, తీర్మానం చేసి చెప్పినా కూడా వీరు వదలకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నాయొక్క భూమి కొనుగోలు దస్తావేజును ఒక కాపీని తీసుకొని రావలసిందిగ లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు నాకు తెలిపినారు. నేను అట్టి కొనుగోలు పత్రమును తీసుకొని పోలీస్ వారిని కలిసినప్పటికీ పోలీస్ వారు పట్టించుకోవడం లేదు. విషయమై 06 ఫిబ్రవరి 2023 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ నందు కూడా ఫిర్యాదు చేసినాను. వారు తగిన విచారణ చేయవలసిందిగా పోలీస్ వారిని ఆదేశించినారు. అయిననూ పోలీస్ వారు స్పందించడం లేదు. నాయందు దయ ఉంచి, దివ్యాంగురాలునైన నా భూమిని అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్న పైన తెలిపిన హర్యా తండ వాస్తవ్యులు అజ్మీర కిషన్ తండ్రి సామ్య అను వ్యక్తి యొక్క కుమారులైన అజ్మీర రాజా, అజ్మీర రవి అనే వారు నా స్థలాన్ని తమదేనని నకిలీ దస్తావేజులు సృష్టించి నా స్థలంలో నన్ను ఇల్లు నిర్మించుకొనివ్వకుండా అడ్డుపడుతూ నన్ను మా ఇంటి నిర్మాణం చేయడానికి వచ్చిన కూలాలను దాడి చేసి, నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు, వారి వలన నాకు ప్రాణ హాని ఉన్నది. కావున నా యందు దయ వుంచి తగిన విచారణ జరిపి నాకు తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతున్న మహిళా దివ్యాంగురాల. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ మహిళా దివ్యాంగురాలికి న్యాయం చేస్తారని ఆశతో..

## ఘనంగా ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)** – పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోరం భీమ్ ఆశయాలను సమాజం కొరకు పోరాటం చేసి ప్రాణాలు అర్పించినటువంటి పోరాట వీరుడు ఆదివాసి బిడ్డ కొమరం భీమ్ అని ఆయన అన్నారు. తన ఆశయాలు జల్ జమీల్ జంగల్ అనే నినాదం ఏదైతే ఉందో దాన్ని నినాదంగా తీసుకొని భవిష్యత్తులో ఆదివాసులు అంతా కూడా ఐక్యమత్యంతో భవిష్యత్తు కొరకు ముందుకు సాగాలని ఈ రోజున ఆదివాసుల సంఘాల సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని మరొకసారి ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ కొమరం భీమ్ కి నివాళులర్పించిన అర్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి కొడుకుల మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మడత వెంకట్ గౌడ్

### నరేందర్ అంతిమ సంస్కార కార్యక్రమంలో పాల్గొన్న మడత





**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)** – ఇల్లందు పట్టణంలో రెండు రోజుల వ్యవధిలోనే వరుసగా తల్లి కొడుకులు మృతి చెందడంతో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆ కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కొడుకు పసుపులేటి నరేందర్ మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన తల్లి సులోచన కొడుకు పార్థివ దేహం పై పడి రోధిస్తూ తుది శ్వాస విడిచారు. ఈ విషాద ఘటన పట్ల పట్టణ ప్రముఖులు, ప్రజలు విషాద వధనాలతో తండోపతండాలుగా వచ్చి పరామర్శించి వెళ్తున్నారు. నరేందర్ అంతిమ సంస్కార కార్యక్రమంలో మడత వెంకట్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఈ విషాద సంఘటన తనను ఎంతో కలవరపరిచిందని, కన్నతల్లి పేగు బంధం ఎలాంటిదో ఈ ఘటన తెలియజేస్తుందని, అదేవిధంగా ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు. నరేందర్ అంతిమ సంస్కారాల కోసం హైదరాబాద్ నుండి వచ్చిన బంధువులు చివరికి ఆయన తల్లి అంత్యక్రియల్లో కూడా పాల్గొనడం తమకెంతో బాధను కలిగించిందన్నారు.

## ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న డిఏ, పిఆర్సిని విడుదల చెయ్యాలి

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని టిపియుఎస్ నిరసన




**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – పెండింగ్‌లో ఉన్న డిఎ, పిఆర్సి బిల్లులను వెంటనే విడుదల చేయాలని టిపియుఎస్ సంఘ ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడా కృష్ణ ఆధ్వర్యంలో స్వఛందంగా నల్ల బ్యాడ్జిలతో ప్రభుత్వ తీరుకు నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చెయ్యాలని,నూతన పిఆర్సిని త్వరితగతిన అమలు చేయాలని కోరారు. ఈ కుబేర్ లో ఉన్న వివిధ రకాల మెడికల్ జిపిఎఫ్ సరెండర్ రిటైర్మెంట్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, ఉపాధ్యాయులు శాంతకుమారి, శ్రీనివాస్, ఉమా, శకుంతల, ఉమామహేశ్వరి, జి.వెంకటేశ్వర్లు, రామనాథం, సునీత, సర్దార్ వల్లభాయ్ పటేల్, పద్మ, తదితరులు పాల్గొనారు.

## ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంని కలిసిన మాదిగ జెఎసి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంని హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో తెలంగాణ మాదిగ చర్మకారుల రాష్ట్ర సంఘాల జెఎసి కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రములో చర్మకారుల అభివృద్ధి కొరకు కొత్తగా ఏర్పడబోయే ఎస్సి యాక్షన్ ప్లాన్‌లో రాష్ట్ర చర్మ వృత్తినీ నమ్ముకొని బ్రతికే చర్మకారుల కుటుంబాలకు ఇందిరమ్మ రాజ్యాంలో తమరి ప్రభుత్వం ద్వారా ఋణ సదుపాయాలు కల్పించాలని కోరారు. వెంటనే స్పందించి నవంబర్ 15వ తారీకు సిఎం అధ్యర్యంలో షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఏర్పాటు జరిగి, 50వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్బంగా హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో బహిరంగ ఉత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్ కులాల ప్రతినిధులుతో పాటు యువతి యువకులు, చర్మకారులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర కో కన్వీనర్ బొజ్జ సైదులు, వనపర్తి వెంకట్, యాట సురేష్, జీ.పృథ్వీరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవాలి

### ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై సింగరేణి యాజమాన్యం తక్షణమే నిర్ణయం తీసుకొని అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం కార్పోరేట్ లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి మేరకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేసిన కృషి వల్ల తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి ఈనెల 7వ తేదీన స్పష్టమైన హామీని ఇవ్వడం జరిగిందన్నారు. పర్మినెంట్ కార్మికుల వేతనాలకు కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తగ్గించడానికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని తీసుకున్న నిర్ణయం పట్ల సింగరేణి యాజమాన్యం జాప్యం చేయకుండా తక్షణమే నిర్ణయించాలని నాయకులు కోరారు. పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే కాలంలో సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిర్వహించే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, రాజు, చుక్కయ్య, ఆదిలక్ష్మి, సుజాత, విమలమ్మ,వెంకటేశ్వర్లు, రాము, అన్వర్, విష్ణు, రమేష్ పాల్గొన్నారు.

## రుద్రంపూర్ సేవా సెంటర్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం

### ఏరియా జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తుంది. "మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదరాబాద్ వారి సౌజన్యంతో కొత్తగూడెం ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని బుధవారం ఉదయం: 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ లో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, ఎం.షాలెం రాజు ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం పరిసర ప్రజలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిఎం కోరారు.

## బంగారం చోరీ చేసిన నింధితుల అరెస్ట్

### 5 తులాల బంగారం, 3 సెల్‌ఫోన్లు, రూ. 28 వేల నగదు రికవరీ

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పి అబ్దుల్ రెహమాన్



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** బంగారు చోరీ కేసులో నలుగురు నిందితులను చుంచుపల్లి పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా బంగారం చోరీ కేసును చాకచక్యంగా చేదించినట్లు కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ వెల్లడించారు. ఈ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వివరాలు తెలుపుతూ.. ఈ నెల 9 వ తారీఖున రైటర్ బస్తీకి చెందిన వెంకటేశ్వర్లు అనే రిటైర్డ్ ఎంప్లాయ్ దసరాపండుగ సందర్భంగా బ్యాంకులాకర్‌లో ఉన్న 19 తులాల బంగారాన్ని విడుదల చేసుకున్నాడు. అనంతరం దారిలోని విద్యానగర్ కాలనీలోని ఆర్కే సూపర్ మార్కెట్ వద్ద కారు ఆపి కిరాణా సామాన్ తీసుకొని వచ్చి వెనుక వైపు డిక్కీ ఓపెన్ చేసి కిరాణా సామాన్లు పెడుతుండగా అదే అదునుగా భావించిన తంబాల నితిష్, మరో ముగ్గురు సహాయంతో ఆటోలో వచ్చి, కారు డోర్ ఓపెన్ చేసి కార్‌లో ఉన్న బంగారాన్ని అపరించుకొని అక్కడి నుంచి పారిపోయారు. అనంతరం కారులో బంగారం చోరీకి గురిందని గమనించిన వెంకటేశ్వర్లు చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. రంగంలో దిగిన పోలీసులు సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి, వారి కదలికల పై నిఘా ఉంచి చాకచక్యంగా మంగళవారం అరెస్టు చేశారు. తంబాల నితిన్‌తో పాటు నిమ్మల వినయ్, గుంజి వీరబాబు, మహమ్మద్ నయీమ్, అదుపులోకి తీసుకొని విచారించగా ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేసిన 19 తులాల బంగారంకీ గాను, 5 తులాల బంగారం, 3 సెల్ ఫోన్లో, 28000 నగదును రికవరీ చేసి, నిందితులను రిమాండ్ పంపినట్లుగా డిఎస్పి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రవికుమార్, టాస్క్ ఫోర్స్ సిఐ రమాకాంత్, ప్రవీణ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ లో సమస్యలను పరిష్కరించండి

### ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

### జీఎంకు వినతిపత్రం అందజేసిన ఐఎన్టీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని రామవరం కమ్యూనిటీ హాల్‌లో వాటర్ కొరకు బోరింగ్, పార్కింగ్ ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు మంగళవారం మెమొరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక ప్రాంతమైన రామవరంలోని కమ్యూనిటీ హాల్‌లో ఆధునీకరణ పను లను శుభకార్యాలకు అవసరాల నిమిత్తం నిర్మాణం శర వేగంగా పూర్తి అయ్యాయని తెలిపారు. కానీ ఇంకా కొన్ని పనులను నిర్మించాల్సిన అవసరం ఉన్నవని తెలిపారు. ముఖ్యంగా పార్కింగ్, బౌండరీ చుట్టూ వాల్ పై మేష్, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలన్నారు. దొంగలు వాటర్ ట్యాపులు ఎత్తుకుపోయే అవకాశం ఉందని, ఎంట్రన్స్ లో రెండవ గేట్ , ఆవులు, జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా డైనింగ్, కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలని, ఓపెన్ స్టేజి లో ఓపెన్ షెడ్, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్, స్టేజ్ ముందున్న ఓపెన్ ప్లేస్‌లో లెవెలింగ్ చేయించి మొత్తం ఫ్లోరింగ్, అలాగే కమ్యూనిటీ హాల్‌లో ఏసీలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. సమస్యలపై జీఎం సానుకూలంగా స్పందించి దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శిలు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి.సత్తార్ పాష,కె.నటరాజ్, శనిగరపు కుమార్, సిహెచ్ సాగర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ కాసర్ల సమ్మయ్య, చందూలాల్, కల్వల శ్రీనివాస్, నీలం సమ్మయ్య, కొప్పుల కుమార్, లక్ష్మణ్ రాజు,రమేష్ ,వెంకట్, కుమార్, ఈశ్వర్, కిషోర్ వెంకటేశ్వర్లు, సైమన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సిఈఆర్ క్లబ్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం

### జిఎం పి.సామ్యూల్ సుధాకర్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సేవాసమితి అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంభ సభ్యులతో పాటు పరిసర ప్రాంతవాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నది. "మాత రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదారాబాద్ వారి సౌజన్యం తో కార్పొరేట్ ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని బుధవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తగూడెం సిఈఆర్ క్లబ్ లో నిర్వహించబడునని జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కు చెందిన డా. విశ్వనాధ మహర్షిచే ఈ ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నిర్వహించబడునని, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులను ఎటువంటి లాభాపేక్ష లేకుండా తగు మూల్యంతో ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్, బిపి, మధుమేహం, చర్మ వ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నింటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు ఇవ్వనున్నారని తెలియ జేసారు. కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రజలు, కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరం లో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించు కొనవలసినది జిఎం కోరారు.

## పెండింగ్‌లోని 5 డిఏలను ప్రభుత్వం విడుదల చేయాలి

### పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డివి



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రాథమిక పాఠశాలలో పిఆర్టియు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు (డివి) ఆ సంఘ ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి ని ప్రకటించి వెంటనే అమల్లోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రభుత్వం దీపావళి పండుగ లోగా పిఆర్సి,డిఏ లను ప్రకటించి ఉపాధ్యాయులు పండుగను అనందతో జరుపుకునేలా చూడాలన్నారు.పూర్తి గిరిజన ప్రాంతమైన భద్రాద్రి జిల్లా ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రభుత్వ ధరతో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను కలిసి పిఆర్టియు అభ్యర్థికి రాబోయే ఎమ్మెల్సి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు షేక్ జహంగీర్ షరీఫ్, మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, ఉపేందర్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శిని షకీలా, శ్యాంసుందర్, లక్ష్మణ్, ఆర్.శ్రీనివాసరావు, స్టేట్ సెక్రటరీ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి..

### సమానత్వానికి చేటు మనుధర్మం

### అభ్యుదయ భావాల దిశగా మహిళలను నడపాలి..

### ఐద్వా రాష్ట్ర 4వ మహాసభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు పొంచి ఉందని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే హెచ్చరించారు. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక భారాలు ఎందుకు పెరుగుతున్నాయో ఆలోచించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ధావలే ప్రసంగించారు. ప్రభుత్వాలు ఏ రకమైన విధానాలు తీసుకుంటున్నాయి?, నిరుద్యోగులు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు ఏంటి? ప్రభుత్వాలు ప్రజలపై ఎలాంటి భారాలు మోపుతున్నాయి? ప్రజా బాహుళ్యంలో ఉన్న సంఘంగా మహిళల ముందున్న సవాళ్లు ఏంటి? పరిశీలించాలని సూచించారు. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమానత్వానికి విఘాతం, ధరల పెరుగుదల, నిత్య సమస్యలన్నింటికీ మూల కారణాలు ఏంటో తెలుసుకోవాలన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజ్యాంగం స్త్రీ, పురుష సమానత్వాన్ని సూచిస్తుంటే.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ల మనుధర్మం దీనికి భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాంకు ఉద్యోగాల నియామక సమయంలో గర్భంతో ఉన్న మహిళలను పరిగణలోకి తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన సర్క్యులర్ కు వ్యతిరేకంగా ఐద్వా పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఫలితంగా ఆ ఉత్తర్వులు రద్దయ్యాయని అన్నారు. మహిళల ముందు అనేక సవాళ్లు ఉన్నాయని ధావలే అన్నారు. పితృ స్వామిక విధానాలకు వ్యతిరేకంగా మహిళలను అభ్యుదయం వైపు మళ్లించాలని సూచించారు. అభ్యుదయ భావాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు చేరువయ్యేలా ఐద్వా విధానాలు ఉండాలని సూచించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించిన ఫలితంగానే బీజేపీకి గత ఎన్నికల్లో సీట్లు తగ్గాయని అన్నారు.
రాష్ట్ర మహాసభ తీసుకునే నిర్ణయాలు, కర్తవ్యాల అమలుకు పట్టుదలతో కృషి చేయాలని ఐద్వా కార్యకర్తలకు చేశారు. మహాసభల ప్రారంభ కార్యక్ర మానికి ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అధ్యక్షత వహించగా అఖిల భారత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీకే శ్రీమతి మరియంధావలె, కోశాధికారి పుణ్యవతి ,ఉపాధ్యక్షురాలు సుధా సుందర్ రామన్, రాష్ట్ర కార్యదర్శి మల్లి లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గ పెట్టి సరళ, బి హైమావతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి, అధ్యక్షురాలు డి లక్ష్మి. రాష్ట్రం నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తేజంగా ప్రారంభమైన ఐద్వా రాష్ట్ర మహాసభలు



### జెండా ఆవిష్కరణ చేసిన సీనియర్ నేత బత్తుల హైమావతి

### అమరవీరులకు నివాళులర్పించిన జాతీయ రాష్ట్ర నేతలు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు మల్లు స్వరాజ్యం నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంలో కొత్తగూడెం క్లబ్ నందు ఉత్తేజ భరితంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికంగా ఐద్వా పతాకాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు అయినటువంటి బత్తుల హైమావతి ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ సందర్భంగా స్వేచ్ఛ, సమానత్వం, స్త్రీ విముక్తి వర్ధిల్లాలి అంటూ ప్రతినిధులు చేసిన నినాదాలతో మహాసభ ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఐద్వా వర్ధిల్లాలి, మహిళా పోరాటాలు వర్ధిల్లాలి. మహిళలపై హింస అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అంటూ



పతాకావిష్కరణ సందర్భంగా ఐద్వా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జండా ఆవిష్కరణ దగ్గర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఐద్వా లోగో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద అఖిల భారత నాయకులు ,రాష్ట్ర నాయకులు పూలమాలలువుంచి ఘనంగా నివాళులర్పించారు. మల్లు స్వరాజ్యం ,చిత్రపటానికి ఐద్వా అఖిలభారత ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, కొండపల్లి దుర్గాదేవి చిత్రపటానికి జాతీయ అధ్యక్షురాలు పి.కె శ్రీమతి, కె ఎస్ లక్ష్మీ దేవమ్మ చిత్రపటానికి జాతీయ ఐద్వా కోశాధికారి ఎస్ పుణ్యవతి ,కుంజా కృష్ణకుమారి చిత్రపటానికి ఐద్వా జాతీయ ఉపాధ్యక్షురాలు సుధా సుందర్ రామన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాసభకు హాజరైన 600 మంది ప్రతినిధులు అమరవీరు స్మారక స్థూపం వద్ద పూవ్వులు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి .ప్రభావతి, కె.గీతారాణి, ఎం వినోద, డి అనిత అధ్యక్ష వర్గంగా నాలుగవ రాష్ట్ర మహాసభ కొత్తగూడెం క్లబ్ లోఘనంగా ప్రారంభమైంది. మహాసభ ప్రారంభానికి ముందు మహిళా ఉద్యమంలోనూ, అనేక ప్రజా పోరాటాల్లోను కీలక పాత్ర పోషించి అమరులైన నాయకులందరికీ మహాసభ సంతాపాన్ని ప్రకటిస్తూ కొద్దిసేపు మౌనాన్ని పాటించి ఘనంగా నివాళులర్పించింది. అమరవీరుల సంతాప తీర్మానాన్ని ఐద్వా రాష్ట్ర నాయకురాలు ఏ మహేశ్వరి ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించి అమరులకు నివాళులు అర్పించింది .ప్రతినిధుల మహాసభ రెండు రోజులు పాటు కొనసాగుతుండగా మహాసభ నిర్వహణ కోసం అనేక కమిటీలను ఏర్పాటు చే చేశారు .ప్రారంభ కార్యక్రమానికి నాయకులు అతిథులను ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి వేదిక మీదకు ఆహ్వానించారు.

### పోరాటాలు, త్యాగాలతో పునీతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

### ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు



పారిశ్రామిక ప్రాంతానికి, గిరిజన సంస్కృతికి, అభ్యుదయ భావాలకు అనేక సమరశీల రైతు, కార్మిక వ్యవసాయ కూలీల పోరాటాలకు నిలయమైన జిల్లా అని ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి, బొగ్గు గాని కార్మికుల ఉద్యమానికి, భద్రాచలం కేంద్రంగా ఆదివాసి పోరాటాలకు ఈ జిల్లా నిలయమని పేర్కొన్నారు. మహిళలను, గ్రామీణ పేదలను, ఆదివాసీలను సమీకరించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన యోధాను యోధులు ప్రాణాలను అర్పించి ఈ జిల్లాను త్యాగాలుతో పునీతం చేశారని అటువంటి చరిత్ర కలిగినటువంటి జిల్లాలో ఐద్వా రాష్ట్ర మహాసభలు జరగటం అభినందనీయమని, మహాసభలు విజయవంతం కావాలని ఆహ్వాన సంఘం తరపున హాజరైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ మీడియం బాబురావు మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు అనేక ఉన్నప్పటికీ పాలకుల వివక్షత ఫలితంగా జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జరుగుతున్న అనేక పోరాటాల పై పాలకవర్గాలు, విచ్ఛిన్నకర శక్తులనుండి తీవ్రమైన నిర్బంధాలను ,దాడులు జిల్లా ఉద్యమం, ప్రజలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అభ్యుదయ భావాలకు నిలయమైన భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం బలంగా ఉందని,నిరతరాయంగా ఎమ్మెల్యేగా గెలుస్తున్నారని పాలకులు కుట్రపూరితంగానే రాష్ట్ర విభజన నేపథ్యంలో నాలుగు మండలాలను ఆంధ్రాలో కలిపారని అన్నారు. పోలవరం పేరుతో వేలాదిమంది ఆదివాసి మరియు పేద ప్రజలను నిలువునా ముంచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పరస సత్యనారాయణ, ఏలూరు లక్ష్మీనారాయణ, బోడేపూడి వెంకటేశ్వరరావు, బండారు చంద్రరావు , కుంజ బొజ్జి ,పులిరామయ్య, శ్యామల వెంకటరెడ్డి, సున్నం రాజయ్య వంటి ఎంతోమంది ముఖ్యమైన నాయకులు ప్రజా పోరాటాలకు తమ ప్రాణాలను త్యాగంచేశారని పేర్కొన్నారు. వీరంతా మహిళా ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా విశేషమైన సేవలు అందించిన త్యాగధనులని అన్నారు. వీరిప్రోత్సంతోటే కొండపల్లి దుర్గాదేవి,స్వరాజేశ్వరమ్మ,హైమవతివంటి అనేకమంది మహిళానాయకులు తయరయ్యారనిఅన్నారు. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాద్రి పుణ్యక్షేత్రం ఈ జిల్లాలోనే ఉందని, దేశానికి ,తెలంగాణకే తలమానికంగా ఉన్న సింగరేణికి పుట్టినిల్లు ఈజిల్లానేఅని గుర్తు చేశారు. కల్మషం, ఎరగని ఆదివాసి సంస్కృతి, దోపిడీని సహించలేని పోరాటపటిమా ఈ మట్టిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంతటి చారిత్రక పోరాట వారసత్వం కలిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మహిళా ఉద్యమాలకు, పోరాటాలకు నాయకత్వం వహించిన ప్రతినిధులు హాజరు కావడం సంతోషదాయకమని మీడియం బాబురావు తెలిపారు. నేడు దేశంలోనూ, రాష్ట్రంలోనూ మహిళల పట్ల, వారి సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్షత జరుగుతుందని సకల విధాలుగా స్త్రీలు దోపిడీ గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ సమానత్వం ఐద్వా నిర్వహిస్తున్న పోరాటాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముందు తరం నాయకులు యొక్క పోరాట పటిమ,త్యాగనిరతి, క్రమశిక్షణ, ఉక్కు సంకల్పం స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతనికి ఆహ్వాన సంఘం అన్ని విధాలుగా సహకరించి కృషి చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉద్యమం అభివృద్ధి చెందటం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళల అభివృద్ధికి, సంక్షేమానికి తోడ్పాటు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలకవర్గాలు ఆధిపత్య భావజాలాన్ని బలవంతంగా నైనా మహిళల మీద రుద్దుతున్నాయని వీటిని ప్రతిఘటించాల్సిన చైతన్యాన్ని అన్ని స్థాయిల్లోనూ అలవర్చుకోవాలని సూచించారు.

## పొలాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి పరచండి

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందించిన గోవిందు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల పరిధిలో బేతాళపాడు గ్రామ పంచాయితి పరిధిలోని రైతులు పొలాలకు వెళ్లే డొంక రోడ్లను అభివృద్ధి చెయ్యాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చలమల గోవిందు వినతిపత్రం అందచేసారు. ఎమ్మెల్యే తో బేతాళపాడు పంచాయితీ పరిధిలో గల శివారు రాచబండ్ల కోయగూడెం,రేగళ్ళతండా,గొల్ల బజారు,బేతాళపాడు ఈ నాలుగు గ్రామాల రైతులు,రైతు కూలీలు నిత్యం పొలాలకు డొంక దారుల్లో వెళుతుంటారని,వర్షాలకు డొంక దారి పూర్తిగా బురదతో నడవలేని పరిస్థితి నెలకొందని వివరించారు. వర్షం వస్తే గుంతల్లో పశు వులు,మేకలు,మేతకి వెళ్ళడానికి కూడా దారి సరిగా లేదని సుమారు 2 కిలోమీటర్లు మేర రోడ్డు నడక సాగె పరిస్థితి లేదని తెలిపారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని మెటల్ రోడ్డును ఏర్పాటు చెయ్యాలని కోరారు. తద్వారా తమ ప్రాంత రైతులు పంట పొలాలకు వెళ్లే దారి మెరుగుపడి అభివృద్ధిలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేసారు.